డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు
పవీణ గ్రైప్ సిరప్
పిల్లలను ఆరోగ్యముగా నుంచును
కెమిస్టులందరి వద్ద దొరుకును
పవీణ లేబొరేటరి బొంబాయి 7

ఆంధ్రపత్రిక.

శాస్త్రోక్తముగా తయారుకాబడి గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును. స్థాపితము 1918
కేటలాగు సంచిత ఉచితము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

The Andhra Patrika, Madras.} Regd No. 1118. Vol. 33 TUESDAY 14th JANUARY 1947 No 242 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao.



శ్రీరాంపూర్‌లో మహాత్ముడు అనుపల్ చక్రవర్తిగారి ఇంట నారింజపండ్లరసం పుచ్చుకుంటున్నప్పటి దృశ్యం.

గాంధీజీ శాంతియాత్రలో ఉపయోగించడానికి గానూ మకాం వేయడానికి వీలుగా నిర్మించిన ప్రత్యేక కుటీరం. దీన్ని ఉపయోగించకూడదనీ, ఏ గ్రామంలో మకాం వేస్తే ఆ గ్రామప్రజలు చేకూర్చే వసతి సౌకర్యంతోనే తృప్తిపడవలెననీ మహాత్ముడు సంకల్పించాడు.

[హిందూస్థాన్ స్టాండర్డ్ పత్రికతో చేసుకున్న ప్రత్యేక ఏర్పాటు ప్రకారం లభ్యమైన చిత్రాలు]

రాజ్యాంగపరిషత్తులో సంస్థానముల ప్రాతినిధ్యం విషయమై రాయబారాలు

ఫిబ్రవరి మొదటివారంలో ప్రారంభం కావచ్చును

(మా ప్రత్యేక విలేఖరి)

మదరాసు జనవరి, 13: నరేంద్ర నియమిత రాయబార సంఘమునూ, రాజ్యాంగ పరిషత్తువారు నియమించిన సంఘమునూ ఫిబ్రవరి మొదటివారములో సమావేశపరచవలసిందిగా భోపాలునవాబుగారు పరిషత్తుకు వ్రాసినటుల తెలియుచున్నది.

రాజ్యాంగపరిషత్తు సెక్షన్లలో అనగా డిసెంబరు 23–జనవరి 20 వ తేదీలమధ్య ఏర్పాటు(?) వారుచూ చెయ్యవలసిన పని ఏమీ లేదనే చెప్పవచ్చును. ఏమైనా చెయ్యవలసిందంటే సంస్థానముల రాయబార సంఘము ఒక్కటే చెయ్యగలిగి ఉన్నది. నరేంద్రమండలి నియమిత సంఘమునూ రాజ్యాంగపరిషత్తువారు నియమించిన సంఘమునూ రెండునూ ఫిబ్రవరి మొదటి వారములో సమావేశపరచవలసిందిగా భోపాల్ నవాబ్‌గారు వ్రాసినటుల తెలుస్తోంది. అందువల్ల ఈ సంస్థానాల సంఘముకూడా ఈ మధ్యకాలమున చేయునది కనిపించదు.

భిన్న సంఘమువారు మళ్లీ సభ్యులంతా సమావేశమైనప్పుడు వారియొక్క భోజన వసతియిత్యాది సౌకర్యాలను గూర్చి అవశ్యమూ శ్రద్ధ చెయ్యగలరు. ... సభ్యుల వసతుండిగా, ... మాల ఒక ప్రత్యేక సంస్థ అయిన కాన్‌స్టిట్యూషన్ క్లబ్బు వారు చూచుచున్నారు. దానికి సంబంధించిన యావద్విషయాలు చూచి నిర్వహించటానికి తగిన సిబ్బంది యున్నది. ఆరు వెయ్యిమంది ఒక్కసారి కూర్చొనటకు తగినంత హాలు ఉన్నది. ఏ కమిటీవారు కూర్చొని హాయిగా పని చేసుకొనవచ్చును. ప్రస్తుతము ప్రపంచ వ్యవహార సంఘకార్యాలయము ఇక్కడ పెట్టుటకు నిశ్చయించారు.

అర్థిక సంఘము ఇంచుమించు ఒక ... సంఘమని చెప్పవచ్చును. ... బోర్డు ఇచ్చిన ధరలాను తాలూకా బోర్డు రెవెన్యూ ఎలా పెంచుకుంటుందో ప్రభుత్వమువారు నిర్ణయించిన గ్రాంటును ఫలాన ఫలాన నిమిత్తము వెచ్చించవలెనని వివరించుటయే అర్థిక సంఘము యొక్క పని.

'మతవిషయములందు నిర్బంధము పనికిరాదు'

వంగరాష్ట్ర ముస్లింలకు గాంధిసలహా

లామ్‌చార్, జనవరి 13: "మీ ప్రాణములను, మీ ఆస్తిని దక్కించుకొనుటకు గోరు ... ఇస్లామ్‌మతమును చేపట్టుడు అని మహమ్మదీయులు హిందువుల నడిగినయెడలను, హిందువు లట్లు చేసినయెడలను అందులో బలవంతమేమియు లేదని ప్రజలాడువాక్యములు కొంతకాలమునుండి, నిన్నటినుండి విశేషముగా నా చెవిసోకుచున్నవి. మహమ్మదీయులు హిందువుల నీవిధముగా కోరుచున్నారట. నిజమూ కాదా యనువిమర్శతో ప్రస్తుతము నాకు అవసరములేదు. హిందువు లటు చేసినయెడల బలవంతముచేసి ఇస్లాము స్వీకరించుచున్నారని నా గ్రామము చెప్పగోరుచున్నాను" అని నేటి ప్రార్థన సభలో మహాత్ముడు ప్రకటించెను.

"ఇస్లామ్ మతస్వీకారము నిజము, ... ప్రాణము ... సిద్ధాంతములను బాగుగా అధ్యయనము చేసి ... అదే పనిగా యితర మతములవారిని తమ మతములో చేర్చుకొనుట నాకు నమ్మకములేదు. నేను హిందువు నటుల హిందూమతమును స్వీకరింపవలెనని నాను నా మిత్రులను కోరను. అట్టి ఉద్దేశ్యములో యెవ్వరైనను వచ్చిన యెడల హిందూ మతసిద్ధాంతములను తెలిసికొని హిందూమతము శ్రేష్ఠమైనదని తమకు తోచినవానిని తమ మతములో చేర్చుకొనవలసినదని వారికి సలహా నిచ్చుచుందును.

(2వ పేజీ చూడుడు)

పాతసామ్రాజ్యప్రాబల్య పునఃస్థాపన

క్లీవ్‌లెండ్, జనవరి 11: ఒక్క భారతదేశంలోనూ, ఫిలిప్పీన్సు దీవులలోనూ తప్ప మిగతా అన్నిచోట్లా పాత సామ్రాజ్యవాదాన్ని పునరుద్ధరించుకోడానికే నేటి ప్రపంచం ప్రయత్నిస్తున్నదని ఇక్కడ ఈ రోజు జరిగిన అంతర్జాతీయ చర్చలో పారిశ్రామిక సంస్థల కాంగ్రెస్ కోశాధికారి, కార్యదర్శి అయిన జేమ్స్ కేరీ హెచ్చరిక చేశాడు. "మళ్లీ మరొకసారి మనకుమాళ్లకు మనమే మరణశిక్ష విధించుకుంటున్నాము. ఒక్క భారతదేశంలోనూ, ఫిలిప్పీన్సు దీవులలోనూ తప్ప మిగతా ప్రాంతాలలో ప్రజాసీకంపై యథాప్రకారం దోపిడీ విధానం సాగించడానికి ప్రయత్నిస్తుండడమే ఇందుకు కారణం. నేటి చారిత్రక పరిస్థితులలో దుర్బల ప్రజలను దాస్యపాశాలతో బంధించి వేయడానికి మనం వేసే ప్రతి ఎత్తూ, పర్యవసానంగా మనవమాళ్ల, మన సోదరుల మృత్యువుకే దారితీస్తుంది. స్వాతంత్ర్యమన్నది కేవలం బలీయులకు మాత్రాలకు సంబంధించినది మాత్రమే కాదు," అని ఇతడు ప్రకటించాడు.

వీట్‌నాం సేనల వీరప్రతిఘటన

హానోయ్ నగరంనుంచి అనవసరపు ప్రజలను ఖాళీచేయాలని ఫ్రెంచి హైకమిషనర్ ఉత్తర్వు

పారిస్, జనవరి 12: దక్షిణ హానోయ్‌లో వీట్‌నాం సైనికులకు ఫ్రెంచి సైనికులకు మధ్య పెద్ద భీషణయుద్ధం జరిగినట్లు, వందమంది వీట్‌నాం సైనికులు పైగా హతులైనట్లూ, 20 మంది ఖైదీలుగా చిక్కినట్లూ ఒక వార్త తెలియజేస్తున్నది. హానోయ్ దక్షిణ పరిసరాలలోవున్న వీట్‌నాం సైనికులను తరిమివేయడానికి ఫ్రెంచివారు ఈ ఉదయం దాడి ప్రారంభించారు. ఈ దాడి సంపూర్తిగా జయప్రదమైనదనీ, ఫ్రెంచివారికి స్వల్పనష్టాలు మాత్రమే సంభవించినవనీ ఫ్రెంచివారు చెప్పుకుంటున్నారు.

హానోయ్‌కి 180 మైళ్లు దక్షిణంగా వున్న ఏన్ అనే పట్టణంవద్ద డిసెంబరు 2–వ తేదీన కొంతమంది ఫ్రెంచి సైనికులు వీట్‌నాం బలాలకు లొంగిపోవడం జరిగింది. వీట్‌నాం అధికారుల రక్షణకింద ఈ ఫ్రెంచివారు ప్రశాంతంగా వున్నట్లు వీట్‌నాం రేడియో ప్రకటిస్తున్నది.

వీట్‌నాం రాజధాని నగరమైన హానోయ్ పరిసరాలలో కేంద్రీకృతమైవున్న వీట్‌నాం పటాలాలపై ఫ్రెంచివారు ఫిరంగి కాల్పులు సాగించి ముట్టడి ప్రారంభించినట్లు ఫ్రెంచి హైకమాండ్ తెలుపుతున్నది. ఒక వంతెన ప్రాంతంలో వీట్‌నాం బలాలు జరిపిన దాడిని ఫ్రెంచివారు తరిమివేశారట. మాండరిన్ రస్తాకు, హడాంగ్ రస్తాకు మధ్య వీట్‌నాం సేనలను సంహరించడానికి ఫ్రెంచివారు తీవ్రమైన ఫిరంగికాల్పులు జరిపారు. విమానాలను సైతం ప్రయోగించారు.

హానోయ్‌నగరంలో ఒకచోట దాదాపు 4 లేక 5 వేలమంది వీట్‌నాం సైనికులను ఫ్రెంచివారు చుట్టుముట్టివున్నారు. ఈవీట్‌నాం సైనికులు హోరాహోరీ ప్రతిఘటన సాగిస్తూ ఫ్రెంచివారికి ... కలిగిస్తున్నట్లు రాయిటర్ ప్రత్యేకవిలేఖరి డూన్ కాంప్‌బెల్ హానోయ్‌నుంచి వ్రాస్తున్నాడు. ఈముట్టడి ప్రాంతపు విస్తీర్ణం 30 వేల చదరపుగజాలుంటుంది. ఒక వెయ్యిమంది వీట్‌నాం సాయుధ సైనికులూ, దాదాపు 10 వేలమంది చైనాపౌరులు ఈ చక్రబంధంలో చిక్కుబడి వుంటారని అంచనా. చైనావారుకూడా వున్నందున ఫ్రెంచివారు ఈ ప్రాంతంపై పెద్దపెట్టున ఫిరంగికాల్పులు సాగించడానికి వీల్లేకపోతున్నది. చైనా రిపబ్లిక్ పతాకాన్ని ఒకచేత, శ్వేతపతాకాన్ని మరొకచేత పట్టుకొని వీట్‌నాం అధికార్లతో సంప్రతించడానికి హానోయ్‌లోని చైనా కన్సల్ జనరల్ ఈ అపరాహ్ణం ప్రయత్నించాడు. పదివేలమంది చైనావారేగాక, కొంతమంది హిందువులుకూడా ఈ చక్రబంధంలో చిక్కుబడివున్నట్లు తెలుస్తున్నది. ప్రాణార్పణకైనా జంకని వీట్‌నాం యోధాగ్రేసరులు హానోయ్ సమీపంలో ఫ్రెంచివారిని ప్రతిఘటిస్తున్నారట. హానోయ్ రక్షణతో నిమిత్తంలేనివారందరూ నగరాన్ని ఖాళీచేయవలసిందని ఫ్రెంచిహైకమిషనర్ ఉత్తర్వు జారీచేశారు.

అమెరికా భారతదేశాల మధ్య సౌమనస్యం వృద్ధిచేయడమే తన ప్రధానకర్తవ్యమని అసఫ్‌అలీ

న్యూఢిల్లీ, జనవరి 12: అమెరికాకు భారతదేశ ప్రథమ రాయబారిగా నియమింపబడిన అసఫ్‌అలీగారు ఫిబ్రవరి 5–వ తేదీ ప్రాంతాలలో వాషింగ్టన్‌కు బయలుదేరుతారు.



"ఉభయదేశాలమధ్య సౌమనస్యం వృద్ధిచేయడమే నా ప్రధానకర్తవ్యం" అని అసఫ్ అలీగారు ఏ. పి. ఏ. విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

అసఫ్‌అలీగారి వయస్సు 58; తాత్కాలిక ప్రభుత్వంలో రైల్వేరవాణాశాఖా సభ్యుడుగా పనిచేయడం నిన్నటితో విరమించుకున్నారు.

అసఫ్‌అలీగారు ఇంటర్వ్యూలో ఇలా అన్నారు:— "అమెరికాయెడ మాకు చాలా సౌమనస్యము సద్భావము ఉన్నది. ఇందువల్ల నేనక్కడ నిర్వహించవలసిన కార్యభారం జయప్రదమవడమే కాకుండా అనేకవిధాల సౌఖ్యజనకం కూడా అవుతుందని ఆశిస్తున్నాను. అమెరికా భారతదేశాల పరస్పర సహకారం ఇంకా అభివృద్ధిగాంచి, ఉభయత్రా ఫలప్రదం కావాలి. అటు పశ్చిమాన అమెరికా ఏకర్తవ్యాలనయితే నిర్వర్తించవలసి యున్నదో, ఇటు భారతదేశంకూడా అటువంటి కర్తవ్యాలనే నెరవేర్చవలసియున్నది. ఏ దృష్టితో చూచినా మేము ఆసియాలో కీలకస్థానాన్ని ఆక్రమిస్తున్నాము. మాకు అంగబలమూ, సహజసంపద సమృద్ధిగా ఉన్నవి. స్వతంత్ర భారతదేశము తన ప్రాబల్యప్రభావాలను ఆసియాఖండమంతటా ప్రసరింపజేయగలదు. ఇరుగుపొరుగునఉన్న దేశాలకు అండయై నిలువగలదు. ఈవిషయంలో నాకెట్టి సందేహమూ లేదు." అసఫ్ అలీగారు అమెరికాకు ఒక్కరే ... వెంటబెట్టుకొని వెళ్తారు. తమ కార్యాలయానికి కావలసిన ఉద్యోగులను ఉత్తరోత్తరా నియమిస్తారు.

అమెరికాలో ఉండగా తాను సాంస్కృతిక విషయాలతోపాటు ఆర్థిక విషయాలను గురించికూడా ప్రత్యేకశ్రద్ధ వహిస్తానని అసఫ్ అలీగారు అన్నారు. 1915 లో స్వదేశం తిరిగివస్తుండగా, భారతదేశాన్ని స్వతంత్రం చేయాలన్న నిశ్చయం తనలో అంకురించిందని, అసఫ్ అలీ వెల్లడించాడు. "పోర్టుసెడ్ రేవులో ప్రవేశించిన తరువాత, నేను ప్రయాణం చేస్తున్న ఓడలోకే, బ్రిటిషువారి ఈజిప్టు ఆక్రమణకు సంబంధించిన డాక్యుమెంట్లుకొన్ని వచ్చినవని నాకు తెలిసింది.

ఈజిప్టును బ్రిటన్ స్వాధీనపరచుకోడం చాలా సంతోషించదగిన విషయంలాగా నా స్నేహితుడొకడు నాదగ్గరకు వచ్చి మాట్లాడటం మొదలెట్టాడు. కాని నేనేమీ మాట పలకలేదు. చివరకి ఇలా అన్నాను:– నీఇంట్లోఉన్న వస్తువులన్నీ దొంగిలించి, ఇల్లు తగలబెడితే నీకు ఎలా ఉంటుందో ఇప్పుడు నాకు అలా ఉన్నది" ఏడెన్‌లో దిగేవరకు ఆ స్నేహితుడు నాతో మాట్లాడలేదు. దిగిపోతూ అతడు నా వీపుతట్టి, "ఇంటికి వచ్చావు. ఇకనైనా నోటికి కళ్లెం తగిలించుకో; లేకపోతే కొంపమీదకి తెచ్చుకుంటావు" అని నా మంచికోరి సలహా ఇచ్చాడు.

భారతదేశం స్వతంత్రమై భారతీయులు నిర్భయంగా యెక్కడపడితే అక్కడ తల యెత్తుకొని తిరగడానికి వీలయ్యేవరకూ, నిద్రాహారాలు లేకుండా కృషిచేస్తానని నేనాడు శపథంచేశాను. ఇప్పుడు ఆ ప్రకారం, నేను భారతదేశం తరఫున అమెరికాకు రాయబారిగా వెళ్తున్నాను." తనను అలి అని పిలవడం తనకు ఇష్టంలేదనీ, అసఫ్ అలీ అని పూర్తిపేరు పెట్టి పిలవాలనీ చెప్పాడు.

ఫార్వర్డ్‌బ్లాక్ వార్షికసభ

సర్దార్ శార్దూల్‌సింగ్ ప్రసంగం

ఆగ్రా (మీరట్) జనవరి 12: సర్దార్ శార్దూలసింగు కవిషీర్ అధ్యక్షతను ఈ రోజున ఫార్వర్డుబ్లాకువారి సాంవత్సరిక సమావేశము జరిగింది. ఆజాద్ హింద్ ఫౌజు సోల్జర్లు వాలంటీర్లు ప్రదర్శనముతో "ప్రజాబంధు"ను ఎత్తినారు. ఫార్వర్డ బ్లాకు వర్కింగ్ కమిటీవారు తయారుచేసిన తీర్మానాన్ని విషయనిర్ణయ సభవారు చాలామార్పు చేసి అంగీకరించినారు.

సర్దార్ శార్దూలసింగు అధ్యక్షతో ఉపన్యాసములో బ్రిటిషు అధికారాన్ని ఈ దేశములోనుంచి తొలగించడానికి పది అంశాల కార్యక్రమాన్ని నిర్దేశించినాడు.

(1) ఈదేశములో మిలిటరీ పోలీసు దళాలను గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలెను. (2) వారిని ... జాతీయవాదులు అయ్యేట్లు చేయవలెను. 3. విదేశాయుద్ధాలకు ఉపయోగించవద్దన్నా యువకులకు భారీ ఎత్తున శిక్షణ ఇవ్వవలెను. అట్లా చేసినందువల్ల ... ఎదిరించడానికి ... ఉపయోగ పడుతారు. 4 ఆ. హిం. ఫౌజు అధికారుల ... ఆ. హిం. ఫౌజు శిక్షణను ఏర్పాటుచేసి ఫౌజును తయారుచేయవలెను. 5 యూరపియన్ జాతులవల్లనూ అమెరికన్‌లవల్లనూ ... అన్నీ ... పోరుపడవలెను 6. రాజ్యాంగపరిషత్తు ఒక సంస్థగా ... భారతదేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించవలెను. ... ధర్మయూ అయిన రాజ్యాంగవిధానాన్ని తయారుచేసి ... ప్రజలకు ... వెలకొల్పవలెను.

ఈ విధంగా చెప్పిన తరువాత ఫార్వర్డ్ బ్లాకు స్థాపకుడున్నూ మొట్టమొదటి అధ్యక్షుడున్నూ అయిన సుభాస్‌చంద్రబోసును ప్రశంసించి ఇలా ఈ విధముగా శార్దూలసింగ్ చెప్పినాడు. "ఈనాడు బ్రిటిషువారు భారతదేశము వదిలిపెట్టి పోతామని అంటున్నారు. తాత్కాలిక ప్రభుత్వమున్నీ రాజ్యాంగ పరిషత్తున్నూ ఏర్పాటుచేసినారు. ఇదంతా సుభాసుబోసు కృషిఫలితమే. ఫార్వర్డ్‌బ్లాకువారు ఇదివరలో చేసిన కృషితో సంతోషపడి ఊరుకొనరాదు. ఈ నాడు ప్రపంచములో ఒక వైపున రష్యన్ బ్లాకున్నూ మరొక వైపున ఆంగ్లోఅమెరికన్ బ్లాకున్నూ పనిచేస్తున్నాయని ... అందరికీ తెలిసిందే. అంతర్జాతీయ పరిస్థితుల క్లిష్టత నుంచి బ్రిటిష్‌వారికి ఇప్పుడు భారతీయుల సహకారము కావలసివుంది. ఒకవేళ బ్రిటిషువారికిన్నీ రష్యాకూలకున్నూ ... ఈ నాటివలెనే ... అర్థం.

సమీపప్రాచ్యంలో అరబ్ రాజ్య కూటస్థాపనకు రష్యా ప్రాతికూల్యం

అరబ్ రాజ్య వ్యవహారాల్లో ప్రముఖ భూమికను నిర్వహింప టర్కీ తాపత్రయం

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త)

మాస్కో, జనవరి 12: సమీప ప్రాచ్యంలో ప్రాచ్యరాజ్య సమితి ఒకటి ఏర్పడబోతున్నదనీ, ఈ సమితిలో టర్కీ ప్రముఖపాత్రను నిర్వహించబోతున్నదనీ సోవియెట్ రష్యా శంకిస్తున్నట్లు లెబనాన్‌లోని బేరూట్ నగరంనుంచి వస్తున్న టాస్ ఏజెన్సీవార్త తెలియజేస్తున్నది.

ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా టర్కీ సందర్శనాన్ని గురించి సిరియన్ పత్రికలు కొన్ని ప్రతికూలంగా వ్యాఖ్యానించినవి. టాస్ ఏజెన్సీ వర్తమానంలో ఈ ప్రతికూల వ్యాఖ్యానాలను సైతం రష్యన్ విలేఖరి పొందుపరిచాడు. లెబనాన్ ప్రధాని ... కెయిరో నగరానికి వెళ్లాడనీ, ఇదంతా మధ్యప్రాచ్యాలలో వివిధ అరబ్ రాజ్యాలను చేర్చి ఒక కూటంగా తయారుచేయడానికి ఎత్తుగానేననీ కూడా టాస్ ఏజెన్సీ తన వాదనను సమర్థించుకుంటున్నది. ఈ తతంగానికి, సన్నాహాలకు రష్యా ఏమాత్రం సుముఖంగా లేదనే విషయాన్ని సోవియెట్ ప్రచురణకర్తలు అనేకసార్లు స్పష్టపరిచేవున్నారు.

టర్కీ ట్రాన్స్‌జోర్డానుల కొత్తస్నేహ ఒడంబడిక రష్యనులకు ఏమాత్రం ... కలిగించలేదు. ట్రాన్స్‌జోర్డానులోని పరిపాలక వర్గాలు బ్రిటను విధానానికే తందాన తాన అంటున్నారని సోవియెట్ రష్యా విశ్వసిస్తున్నది.

అరబ్బీ రాజ్య వ్యవహారాలలో టర్కీ ప్రముఖ భూమికను నిర్వహించవలెనని తాపత్రయ పడుతున్నదనీ, ఇది సక్రమమైన, సహజమైన, తాపత్రయం కాదనీ కూడా రష్యా అభిప్రాయం.

టర్కీ దోహదం

అంకారా, జనవరి 12: ప్రతి అరబ్బీ దేశముతోనూ టర్కీ వ్యక్తిగతంగా స్నేహ సంబంధాలను పెంపొందచేసుకోడానికి ప్రయత్నిస్తున్నది.

ఇటీవల జరిగిన టర్కీ – ట్రాన్స్‌జోర్డానుల మధ్య జరిగిన స్నేహ ఒడంబడిక ఒక ముఖ్య ఘట్టమని చెప్పవలసి వుంటుంది. ఈ ఒడంబడికలోని ... ఇంకా ఎవరూ బయట పెట్టలేదు. ఉభయదేశాల పరస్పర సౌహార్ద్ర, స్వాతంత్ర్యాలను ఈ ఒడంబడిక ప్రాతిపదిక కాగలదని మాత్రమే అంటున్నారు.

సమస్త అరబ్ రాజ్యకూట స్థాపనకు టర్కీ దోహదం చేస్తున్నట్లు విదేశాల నుంచి ఏవేవో వర్తమానాలు వస్తున్నప్పటికీ, ప్రస్తుతానికి టర్కీ లక్ష్యం ప్రతి ఒక్క అరబ్ రాజ్యంతోనూ సంపూర్ణ సౌహార్ద భావాన్ని సాధించుకోడమేనని అంకారాలోని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఇందులో ప్రమాదకరమైన విషయమేమీ లేదని అబ్దుల్లా రాజు అభిప్రాయ పడుతున్నారు. ఇతడు జరిపిన రాయబారాలన్నీ రహస్యంగానే సాగినవి. టర్కిష్ అధికారులు తమ ... చూపుతున్నారు. అబ్దుల్లా రాజు అంకారా నుంచి నిన్న ప్రెసిడెంట్ ఇనోనూ ప్రత్యేక రైలుబండిలో అంకారాకు ప్రయాణమై వెళ్లాడు. అంకారాలో ఒక వారం రోజులు వుంటాడని తెలుస్తున్నది.

రష్యాయెడల బ్రిటన్ అమెరికాల వైఖరి

ప్రధాన విషయాల్లో ఆంగ్లో - సాక్సన్ రాజ్యాల లక్ష్యాలు ఒకటేనని స్క్రూటేటర్ సూచన

లండన్, జనవరి 12: కన్సర్వేటివ్ పత్రికయైన "సండే టైమ్సు"లో సుప్రసిద్ధ రాజకీయ వ్యాఖ్యాత స్క్రూటేటర్ ఇటీవల అమెరికా స్టేట్ కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చిన జేమ్సు ఎఫ్. బైరన్సు గురించి నేనొక వ్యాసం వ్రాశాడు.

"బ్రిటన్ అమెరికాలు రష్యాతో వ్యవహరించేటప్పుడు అనేక సందర్భాలలో సమాన విధానాలను అనుసరించక తప్పదు. కాని ఆంగ్లసాక్సన బ్రిటన్ అమెరికాలు కట్టుగట్టి రష్యాను ఒక్కతైనూ విడిచేయడానికి ప్రయత్నిస్తున్నవని అనడం ఏమాత్రమూ సముచితంకాదు. బ్రిటన్ అమెరికాలకు కొన్ని విషయాలలో తీవ్రమైన అభిప్రాయభేదాలే ఉన్నప్పటికీ ప్రధాన విషయాలలో మాత్రం ఉభయుల లక్ష్యాలు సమానలక్ష్యాలే ఉన్నవి. ఇందువల్లనే వీరు రష్యాతో వ్యవహారం చేటప్పుడు అనేక సందర్భాలలో సమాన విధానాలను అనుసరించడం తప్పనిసరి అవుతున్నది. ఉదాహరణకు ఉభయరాజ్యాలు వ్యక్తిస్వాతంత్ర్యాలనూ శాంతినీ పరమ ప్రధానంగా ఎంచుతున్నాయి. కాని రష్యాకు, ఎన్నికల స్వాతంత్ర్యం మాట అటుంచి, కనీసం భావప్రకటనా స్వాతంత్ర్యం, వాక్‌స్వాతంత్ర్యం, వ్యక్తిస్వాతంత్ర్యం అన్నా లక్ష్యం లేదు. టర్కీ గ్రీసులను పావలుగొట్టి ఆ దేశాలను తనచేతి కీలుబొమ్మలుగా చేసుకోడానికి రష్యా ఎలా ప్రయత్నిస్తున్నదీ మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాము" అని స్క్రూటేటర్ పై చెప్పిన వ్యాసంలో ఒకచోట ప్రస్తావించాడు.

బ్రిటనులో సంభవించిన పరిణామాల గురించి వ్యాఖ్యానిస్తూ, ఇటీవల అమెరికాయెడ బ్రిటిషువారిలో కొంత కొంత మందికి బాగా వైముఖ్యం ఏర్పడిందనీ, అమెరికామీద ఇంతటి వైమనస్యం కలగడం బ్రిటీషు చరిత్రలో ఇదే ప్రథమపర్యాయమనీ అతడు వ్రాశాడు. "అయితే ప్రధానంగా వామపక్షానికి చెందిన అతివాదులల్లో మాత్రమే ఈప్రతికూల భావం

(2వ పేజీ చూడుడు)

అమ్మకము

బిట్రగుంట రైల్వే కాంపులలో

మదరాసులోని డి.వి.డి., ఎల్. హెచ్ అండ్ డి. సర్జన్, గారి యిన్‌స్పెక్షన్ క్రింద, ఈనెల 17-వ తేది మధ్యాహ్నము 2 గంటలకు వేలముదారులయిన మెసర్సు చారి అండ్ కంపెనీ వారిచే, మిలిటరీ బిల్డింగ్సు, కచాపాక్ షెడ్లు 3. వాటర్ టాంక్సు మాసనరీ 4, బాసిన్ 5 అమ్మబడును.

వేలము అమ్మకము

బెంగుళూరులోని శాశ్వేజి నబ్ డిపోవద్ద యీ నెల 17, 18 తేదులలో ఉదయము 10 గంటలు మొదలు, మద్రాసులోని D. R. C. (D) వారి యిన్‌స్పెక్షను క్రింద, గవర్నమెంటు వేలముదారులైన చారీ అండ్ కంపెనీవారిచే పెద్దమొత్తములలో కెంటేజి, ఉక్కు దుస్తులు, టెక్‌స్టయిల్సు, గ్రౌండు షీట్సు, ఫెర్రస్, నాన్ ఫెర్రస్ వస్తువులు, ఏరోప్లేన్ల అన్ని రకాల కంటెయినర్లు, యింకా యితర ఉపయోగకరమైన వస్తువులు బహిరంగ వేలములో అమ్మబడును.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము

వాల్తేరులోని యూనివర్సిటీ కాంపస్ లో దిగువ తెల్పినవి ఏర్పాటు చేయుటకు 1947-వ సం|| జనవరి 20.వ తేది సోమవారం 12 గంటలవరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. పని 1-కి 1 రు. పాయుచొప్పున రిజిస్ట్రారుకు చెల్లించి మెదుర్మెంట్సు, ప్లానులు, స్పెసిఫికేషనులు మున్నగునవి పొందవచ్చును.

* 1. ఐ. ఎం. ఎస్. వర్కుషాపులో యంత్రస్థాపనకు షెడ్స్.
2. ఎలెక్ట్రిక్ పొంపుకు పునాదులు.
2. బాలికల హాస్టలుకు అనుకూలముగ నుండునట్లు W/D కట్టడమును రిమోడల్ చేయుట.
4. రిసెప్షను గదికి అదనపు ఏర్పాట్లు.
5. గోడలోని భాగమును మూసివేయుట.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

శీకాయపొడి అమ్మకము

దిగువ రైల్వే గ్రెయిన్ షాపులలో వున్న సుమారు 660 వీసెల శీకాయపొడిని కొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు సీలుచేసి కవరుమీద 'GS/AS/510' అని వ్రాసి పంపవలెను.

క్రొత్త జనరల్ ఆఫీసులు

రాయపురం	పెరంబూరు I
సాల్టు కొటార్సు	పెరంబూరు II
బేసిన్ బ్రిడ్జి	పెరంబూరు C
తండయార్పేట	తిరువళ్లూరు

టెండరు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియరు వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మనీయార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యీవత్తు, రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ అడ్రెసుకే పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును చూపించి, దిగువసంతకముదారుని ఆఫీసులో సరుకు కొనుగోలుకు సంబంధించిన షరతులు నిబంధనలతో టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 5-2-1947 సాయంత్రము 3 గంటలు.

Madras 9-1-47 — Dy. GENERAL MANAGER. (Grain Shops)

నోటీసు

విజయనగరం డి|| ము|| కోర్టులో

O. S. 35/37 E. P. 327/46

వాది:—దంతులూరి సీతారామచంద్ర రాజాగారు.

ప్రతివాదులు:—1. కడియం సత్యశి కు|| వీరశలింగం పురస్తలై వర్తారాలు సా|| తిల్లి.

2. కడియం అప్పలస్వామి కు|| సత్యనారాయణ సా|| రాజాం.

ఇద్దరుకు

పైనెంబరు డిక్రీని అములు నెరవేర్చ డముకు వాది మనవి చేసుకొనెను. గనుక సదరు అములులో మీ పుభయులకున్ను, వారసు పిటీషనులో మీలో 2 వ ఆసామికిన్ని గల ఆక్షేపణలు విచారణకు తే 16-1-1947 దీకి వాయిదా పడినందున పై కోర్టులో హాజరయి తెలియపర్చుకోవలెను.

వోరుగంటి లక్ష్మీకాంతం,
వాది అడ్వకేటు, విజయనగరం.

ప్రకటన

14 వ తేదీ మంగళవారం మకర సంక్రాంతి. మా కార్యాలయమునకు సెలవు. కనుక 15 వ తేదీ గల పత్రిక వెలువడదు.

— మేనేజర్.

గంటల పంచాంగం

వ్యయ సం|| పౌష బ|| అష్టమి
1947 సం|| జనవరి 14 మంగళవారం
మం|| అష్టమి రా 9-3 చి రా 9-18 వర్జ్యం తె 8 26 ల 5-11 కు.
బు|| నవమి జనవరి 15 బుధవారం
బు|| నవమి రా 10 51 స్వా రా 11-34 వర్జ్యం తె 5 48 ల.

ఆంధ్రపత్రిక

వ్యయ సం|| పౌష బ|| అష్టమి
మంగళవారము

అబ్దుల్లా రాజు పగటి కలలు

అఖిలభారత ముస్లింలీగువారు ఆరుసంవత్సరముల క్రితము భారతదేశమునందలి ముస్లింలకు ఒకజాతీయావాసము కావలెనని; అది పాకిస్తాన్ అను పేరుతో స్వతంత్ర, సర్వాధికారము గల రాజ్యముగ నుండవలెనని తీర్మానము చేసినప్పుడు కొందరు, లీగ్‌నాయకుడు జిన్నా గారు ఊహాగానము చేయుచుండిరని, మరికొందరు అఖిల ముస్లిం రాజ్యసమాఖ్యను ఏర్పరచుటకు ఇది నాందీప్రస్తావనని, హిందువుల బానిసలమై పోవుదుమను భయము వాస్తవముగ ముస్లింలకు గలదని బ్రిటిషువారు అభిప్రాయపడిరి. కాని ఆ పాకిస్తాన్ శిథిలమైపోయిన అరబ్ సామ్రాజ్యమును పునరుద్ధరించు ప్రయత్నమునకు ఉపక్రమణికయే కావచ్చునని ఎవ్వరు ఊహింపలేదు. జిన్నాగారుకూడ అప్పుడప్పుడు ఇందుకు సంబంధించి ప్రచారమైన వదంతుల నిరసించుచు, అఖిల అరబ్ రాజ్యసమాఖ్యను నెలకొల్పుటగాని, లేక పాకిస్తాన్ పొరుగున నుండు హిందుస్తాన్‌పై దురాక్రమణచేసి వెనుకటి మొగలాయి సామ్రాజ్యవ్యవస్థను పునరుద్ధరించుట గాని తమ సంకల్పము కాదని ప్రకటించిరి.

కాని గత మాసము లండన్ సంప్రతింపులకు వెళ్లి తిరిగివచ్చుచు కైరోలో అరబ్ లీగ్ ప్రతినిధుల సానుభూతి సంపాదించుటకు గాను భారతదేశమున పాకిస్తాన్ ఏర్పడకపోయిన మధ్య ప్రాచ్యమంతయు హిందూ సామ్రాజ్య అధీనము కాగలదని హెచ్చరించిరి. నేడు ఈజిప్టు, మధ్య ప్రాచ్యమందలి కొన్ని అరబ్ రాజ్యములు సామ్రాజ్యచిక్కునుండి విడివడుటకు పోరాటము సాగించుచున్నవని, ఈ పోరాటము ముగిసి ఆ దేశములు స్వతంత్రములైనను ప్రాచ్యభాగమున గల రాజ్యాల్లో హిందూ సామ్రాజ్యమును ఎదుర్కొనవలసి యుండునని, అందుకుసిద్ధము కావలసి యుండునని జిన్నాగారు కైరోలో హెచ్చరించిరి. జిన్నాగారి వాదమెంత విపరీతమైనదో, వాస్తవస్థితికి, సత్యమునకు ఎంతదూరముగ నున్నదో, వారి ప్రకటనను క్షుణ్ణముగా పరిశీలించిన స్పష్టము కాగలదు.

వారి ప్రచారము ఫలించలేదు. వారు కైరోలో ఉండగనే ఈజిప్టు జాతీయ పత్రికలు వారి కొసగిన సలహాలవల్లనే స్పష్టమైనది. భారత దేశవిభజనకు ప్రయత్నించవలదని ఐక్య భారతదేశమే అవసరము, వాంఛనీయమని, భారతీయులలో మతభేదములున్నను, సాంస్కృతి చారిత్రికరీత్యా వారందరు ఒకేజాతి అని ఆ పత్రికలు జిన్నా గారికి బోధించినవి. అరబ్ రాజ్యాలు భారతముస్లింల ఆశయమైన పాకిస్థాన్ విషయమున పట్టుదలగ, సానుభూతుల కలిగఉండిరనిగాని భావించుట కింతవరకును ఎట్టి దాఖలాలు కన్పించి యుండలేదు.

అంకారాలో ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా మొదటిదఫా బహిరంగముగ పాకిస్థాన్ ప్రస్తావన తెచ్చెను. భారతదేశమునందలి పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, టర్కీ- ఇతర అరబ్ రాజ్యములతో కూడిన ముస్లిం సమాఖ్యను స్థాపింప తమకు సంకల్పమున్నట్లు అబ్దుల్లా రాజు ప్రకటించెను. ఈ సంకల్పము స్తవనీయము, సమంజసముకాదు సరికదా అట్టి ముస్లిం సమాఖ్యస్థాపన సాధ్యము కూడ కాదు. మతము మానవులను ఐక్యము చేయలేదు. మతముపై ఆధారపడిన రాజ్యము స్వతంత్రముగ స్వశక్తిపై ఆధారపడి ఎంతో కాలము నిలుబడలేదు. 16, 17 శతాబ్దముల యూరపు చరిత్ర ఈ విషయమును స్పష్టము చేసినది. మతము నాధారము చేసుకొని వివిధదేశముల ఐక్యముచేసి ఏక సమాఖ్యగనుంచుట సాధ్యమైన మూడు దశాబ్దములలో యూరపునందు రెండు దారుణ సంగ్రామములు జరుగవలసివచ్చెడి కాదు. ఏకమతస్థులకు భిన్న అపేక్షలుండుట సహజము. ప్రజలను ఏకము చేయగలది ఏక లక్ష్యము, ఏకఅపేక్షగాని మతము గాదు. ట్రాన్స్‌జోర్డాన్ రాజు ఈ ప్రధాన విషయమును విస్మరించెను.

అబ్దుల్లా రాజు ఉత్సాహములో అసలు విషయమును అవగాహన చేసుకొనలేకపోయిరి. గత సంవత్సరము పాకిస్తాన్ గురించి, పాన్ ఇస్లామిజం గురించి సిరియన్ నాయకుడు ఎల్‌ఖురీ తెలిపిన సత్యముల గ్రహించిన అబ్దుల్లాగారట్టి తొందరపాటు ప్రకటన చేసి యుండెడివారుగాదు. "పాన్-ఇస్లామిజం అన్నది సజీవముగ లేదు. కాని పాన్ అరబిజం అన్నది నేడొక శక్తిగనున్నది. భారతదేశము ఐక్యమై సర్వతోముఖాభివృద్ధి పొందవలెననే మేమందరము వాంఛించుచున్నాము. ఆసియా ప్రజలందరూ ఏ మతమునకు చెందిన వారైననూ ఏకముగ నుండవచ్చును. అందరికి ఒకే లక్ష్యమున్నందున వారందరును ఒకటి కావచ్చును." దాదాపు మధ్య ప్రాచ్యముల వారందరు ఇదే అభిప్రాయము కలిగి ఉన్నారని కూడా వీరు తెలిపిరి. రాజ్యనిర్మాణానికి మతము ఆధారము కాదని కూడ వీరు తెలిపిరి.

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరము టర్కీ-ఖలీఫా పదవిని వహించి ఖిలాఫత్ ఉద్యమమును సాగించిన భారతదేశము ముస్లిం రాజ్యము కాదు. ఈనాడు ట్రాన్స్‌జోర్డాన్ నామమాత్రపు స్వతంత్ర రాజ్యమేగాని బ్రిటిష్ పట్టునుండిపూర్తిగ విముక్తి పొందలేదు. అట్టి ప్రయత్నము చేయవలసిన సమయమాసన్నమైనపుడు ట్రాన్స్‌జోర్డాను అంతను ఉండు దేశములు ముస్లిమేతర దేశములే. రష్యాను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు టర్కీ, ట్రాన్స్‌జోర్డాను కొరకు బ్రిటనుతో విరోధ పడదు. అలాగే ఇరాను కూడ. ఏ దేశమునకు ఆదేశమునకు ప్రత్యేక సమస్యలున్నవి. వాటి పరిష్కారమునకు ఆయాదేశములు ప్రత్యేక మార్గముల ననుసరింపవలసి యున్నది.

బ్రిటను ఈనాడు అరబ్ రాజ్యముల సుహృద్భావమును సంపాదించుటకు, ట్రాన్స్‌జోర్డానుకు స్వాతంత్ర్యమిచ్చితిమని ప్రకటింపవచ్చును. అరబ్ రాజ్యముల సంఘటిత మొనర్చుటకు జరుగు ప్రయత్నములకు సహాయపడవచ్చును. కాని చిరకాల మదే విధానమును అనుసరించునని అరబ్ రాజ్యము లభిప్రాయపడిన, వారు బ్రిటిష్ మనః ప్రవృత్తిని గ్రహింపలేదనే చెప్పవలసియున్నది. నేడు బ్రిటిష్ వైదేశిక విధానము నిర్దుష్టముగ లేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు పూర్తియగువరకు, బ్రిటను అమెరికా సంబంధము తెల్లుండునో స్పష్టమగువరకు, బ్రిటన్ రష్యాప్రాబల్యము నెదుర్కొనుటకు ప్రయత్నములు చేయుచునే యుండును. అట్టి ప్రయత్నములలో ఒకటి అరబ్ లీగ్ స్థాపన. రష్యాకు ఇట్టి లీగ్ స్థాపన ఆగ్రహకారణమైన దనుట నిస్సంశయము. పాలస్తీనా విషయమున అరబ్ లీగ్ కార్యదర్శి అనుసరించిన విధానమును సోవియటు పత్రికలు తీవ్రముగ నిరసించెను. బ్రిటిష్ సామ్రాజ్య అపేక్షల కనుగుణముగ నున్నదని విమర్శించెను. అసలు ఈప్రాంతీయ కూటముల నిర్మాణము ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధమను వాదము కూడ బయలు దేరెను.

ఈ అరబ్ లీగ్ పరిణామమే ముస్లింసామ్రాజ్యస్థాపనాసంకల్పం. జిన్నాగారు కైరోలో పత్రికా విలేఖరులతో ప్రసంగించుచు పాకిస్తాన్ చిన్నరాజ్యము గనుక, సామ్రాజ్యదేశము కాదని తెలిపిరి. సమస్తముస్లిం రాజ్యములు చేరి ఒకసమాఖ్యగఏర్పడినను, దేశ విస్తీర్ణము పెరగవచ్చునుగాని, ఆధునిక ప్రమాణములబట్టి అంతటి ముస్లిం రాజ్యము అల్పరాజ్యముగనే యుండగలదు. నేడు సామ్రాజ్యదేశములుగ వర్ధిల్లుచున్న బ్రిటను, ఫ్రాన్సు, హాలెండు దేశములు పెద్దదేశములు కానేకావు. పారిశ్రామికముగ అభివృద్ధిచెందిన అగ్రరాజ్యములైనవి. నేడు అరబ్ రాజ్యములన్నియు ఆర్థికముగ పారిశ్రామికముగ ఎంతో వెనుకబడి ఉన్నవి. బ్రిటను అమెరికాలు చేయు సహాయము మీదనే వీటి అభివృద్ధి ఆధారపడియున్నది. కాబట్టి అబ్దుల్లా రాజు ముస్లింరాజ్య సమాఖ్య కేవలము పగటికలయని భావింపవలసి వచ్చును.

అబ్దుల్లారాజు అభిప్రాయములు సమస్త అరబ్ రాజ్యముల యభిప్రాయమును ప్రతిఫలింప చేయుచున్నవనుటకు వీలులేదు. అట్లుగాక అరబ్ రాజ్యములన్నియు అదేయభిప్రాయము కలిగియున్న, ప్రపంచము ముందుకు సాగుటకు బదులు వెనుకడుగు వేయుచున్నదని విచారింపవలసియుండును.

చాంగ్‌చున్ రైల్వే

నాంకింగ్, జనవరి 12: చైనా చాంగ్‌చున్ రైల్వేకు చెందిన ఆస్తిలో చైనా ప్రభుత్వానికి రష్యా ప్రభుత్వానికి ఉన్న వాటాను నిర్ణయించు దానికి రాయబారాలు జరుగుచున్నవి.

తెలంగాణాలో నిర్బంధ విధానం

మదరాసు సభా ఖండనం

మదరాసు, జనవరి 13: తెలంగాణాలో మిలిటరీ దురాచారములకు ఖండిస్తూ అచట బాధలనొందుచున్న ప్రజలయెడ సానుభూతి దెల్పుచు వారికి విరివిగ సహాయం చేయవలెనని ఆంధ్రులందరిని కోరుచు నిన్న సాయంకాలం వి. పి. హాలులో శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో తీర్మానించబడెను.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెలంగాణాలో పరిస్థితులను వివరించుచు ఆంధ్ర రాష్ట్ర సిద్ధికై ప్రయత్నించుచున్న ఆంధ్రులు నైజాం ప్రభుత్వము క్రింద నున్న 11 జిల్లాల తెలంగాణా ప్రజలను మరచిపోరాదనియూ, విశాలాంధ్రంపై ఆంధ్ర రాష్ట్రాభివృద్ధియు, ఆంధ్ర రాష్ట్రంపై విశాలాంధ్ర అభివృద్ధియు ఆధారపడి యున్నవనియు చెప్పిరి.

తెలంగాణాలో ఆంధ్రమహాసభ ఆంధ్రుల సాంఘిక రాజకీయార్థికాభివృద్ధికి ప్రయత్నిస్తూ యిచట కాంగ్రెసుకన్న బలవత్తరంగా నుండి కనుక, నైజాం ప్రభుత్వమువారు దాన్ని అణచివేస్తున్నారు. బొంబాయి మదరాసులకు జీవనోపాధికి పోయి మరలి వచ్చిన తెలంగాణా ప్రజలు తమ ప్రజాజీవిత హక్కులను గుర్తించి వాటి కొరకై ఆంధ్ర సభలో చేరి పోరాడుచున్నందున, సైనిక బలంతో నైజాం అధికారులు, జాగీర్దారులు అణచి వేస్తున్నారని, తెలిపిరి.

"తెలంగాణాలో మానవత్వం నాశనమవుతున్నది. స్త్రీత్వం చెడిపోతున్నది. మీరంతా వారికి సానుభూతి సహాయాలు చేయాలి. నాడు రాయలసీమ కరువుకి సహాయం చేసినట్లే నేడు తెలంగాణాకు కూడా సహాయం చేయాలి" అని నుడివిరి.

అబ్దులు సలాం ఎం. ఎల్. ఏ. గారు, నైజాం రాజ్యంలో కొన్ని అక్రమాలు జరుగుచుండుట నిజమేకాని, వాటిని అతిశయోక్తిగ చెప్పినందువల్ల ప్రయోజనముండదు, కట్టుదిట్టములతో పెద్ద సంఘమును పూనుకొని తగు విచారణ చేయించి, న్యాయం చేయాలనిరి.

పేరొక విచారణసంఘం

గ. పున్నయ్యశాస్త్రిగారు, సలాం గారు సూచించినట్లు ఆంధ్రమహాసభవారు నిర్దుష్టమయిన విచారణసంఘమును తెలంగాణాకు యీనెలాఖరులోగా పంపుదురని తెలిపిరి. అందు పించరువైకొన్న జిల్లా జడ్జిని, సలాంగారినిగూడ చేర్చుకొందురు. నిజాం ప్రచురణశాఖాధికారి కుందూరు ఈశ్వరదత్తుగారు మహాసభకు ఆహ్వానం పంపిరని తెలిపిరి. నేడు మదరాసులో మళయాళీలు కేరళరాష్ట్ర సిద్ధికై చేస్తున్నట్లు మదరాసు ఆంధ్రులు తసురీతి ఆందోళన జరపాలనిరి.

కంభంపాటి సత్యనారాయణగారు, తెలంగాణాలో అక్రమాలగూర్చి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘంవారునియమించిన విచారణసంఘం నివేదిక వెలువడిందనియు, అంతకన్న కట్టుదిట్టమయినసంస్థ వేరొకటి గలదా యని సలాంగార్ని ప్రశ్నించిరి. స్థానికంగా ఆంధ్రమహాసభ 1938 నుండి ప్రక్రమాందోళన చేస్తుండబట్టే నిజాంప్రజలకే ప్రబోధం కల్గి హక్కులకై పోరాడుచున్నారు. పేరుకి మార్షలలా లేదని దివాను ఇస్మాయిలుగారు ప్రకటించినా, అర్ధరాత్రివేళ గ్రామాలపై వందలకొలది మిలిటరీసైనికులు పడి దోచడం సైనికరాజ్యం కాక మరేమిటనను. "నల్లగొండ జిల్లాలో బ్రిటిషు తెల్ల ఆఫీసర్లు కూడా నిజాంసైన్యానికి సహాయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బ్రిటిషు ఇండియా సైన్యం బర్తరఫు చేయబడినా, నిజాం రాజ్యంలో యుద్ధంకొరకు చేర్పబడిన సైన్యం యింకను బర్తరఫు కాకపోవడానికి కారణం ఊహించుకోవచ్చు"ననిరి.

అధ్యక్షులు ముగింపు ఉపన్యాసంలో జమీందారీ లన్నింటిలో నన్నట్టి అక్రమాలు, మూడింతలు జమీందారీలుగల నైజాంరాజ్యంలో అత్యధికంగా నుంటున్నాయనిరి. కాని ప్రజలు ప్రబోధ కల్గి వెలికి మీరియున్నారు కనుక, వారికి మనమంతా సహాయంచేయడం మన విధి యనిరి.

హైదరాబాదు భాషాసమస్య

గుల్బర్గా, జనవరి 12: రాయచూరులో కర్ణాటక తరుణ సంఘభవనం శంకుస్థాపన చేస్తూ హైదరాబాదు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షులు సర్ మీర్జా ఇస్మాయిల్ హైదరాబాదు సంస్థానంలో ఉర్దూయే రాజభాషగా ఉంటుందని చెప్పారు.

భారతీయ విజ్ఞాన సంపదకు కన్నడ భాష తోడ్పాటు ప్రశంసిస్తూ, సంస్థానంలోని ముఖ్య భాషలైన తెలుగు, కన్నడ మరాఠీ భాషల అభివృద్ధికై హైదరాబాదు ప్రభుత్వం కర్తవ్యాన్ని మరవదని సర్ మీర్జా వాగ్దానం చేశారు.

గాంధిజీ సలహా

(1వ పేజీ తరువాయి)

నేను ఒక్క హిందువునే ననియు మాత్రమే చెప్పుకొనను. క్రైస్తవుడను, మహమ్మదీయుడను, యూదుడను, సిక్కును, పార్సీని, జైనమతస్థుడను, ఇతరమతమును కలవాడను అని చెప్పుకొందును. ఇతర మతములయందును, మత శాఖలయందును ప్రశస్తమైనది గాలోచించినదని దీని కర్థము. ఈ విషయమై నేను సంఘర్షణను వారించి మతము విషయమై భావములను విస్తరించుకొనుచున్నాను. నేను చెప్పిన దానిని ప్రతివాదు ఆమోదింపక పోవచ్చును. కాని నేను చెప్పిన దానిని బట్టి నా యాత్రలో వారు వర్ణించి చెప్పబడిన దానికంటె ఇస్లామ్ మతము గొప్పదను విషయమును గ్రహించుట సాధ్యము కాదాయని ప్రతి మహమ్మదీయుడు విచారింపవలెనని కోరుచున్నాను. మహమ్మదీయులపై జ్ఞానులు వ్రాసిన దానిని నేను చదివితిని. కాని దానిలో బలవంతముగా యితర మతములవారిని తమ మతములో కలుపుకొనుటను క్షమించు వాక్యమొక్కటి గూడ లేదు. మతం మార్పు హృదయమునుండి వచ్చును. స్వీయమతమును తన్ను రే మతమును స్వీకరింపవలసినదని కోరుచున్నారో ఆ మతమును చక్కగా అవగాహన చేసికొన్న గారి నిజమైన హృదయపరివర్తనము అసంభవము రెండుమతములవారికిని హృదయానుబంధ మేర్పడినగాని నాకు సంతృప్తి కలుగదు. మతం మార్చుకొనుటను పూర్తిగా వారివారి యిష్టమునకు వదలివేసి హిందువులును మహమ్మదీయులును ఒండొరుల మతమును గౌరవింప సిద్ధముగా నున్నగాని యిట్టి హృదయానుబంధము సాధ్యముకాదు." అని మహాత్ముడు చెప్పెను. ప్రార్థనలైన తరువాత మహాత్ముడు గ్రామములో దాదాపు ఒక మైలుదూరము నడిచెను. — యు. ప్రె.

కార్పారాలో గాంధిజీ

కార్పారా, జనవరి 12: గాంధిజీ ఈ ఉదయం ఇక్కడికి వచ్చాడు రోజాకు ఒక గ్రామం వంతున వేసుకున్న మజిలీలలో ఈ కార్పారా గ్రామం ఆరవది. ఇటీవల అల్లరులలో ఇక్కడ అతి దారుణమైన విధ్వంసకార్యాలు జరిగినవి. మహాత్ముని కుటీరానికి సరిగా ఒక ఫర్లాంగు దూరంలో పుగాణీ కీ||శే|| శేషుకు రావుసాహెబ్ రాజేంద్రలాల్ రాయ్ గారి భవనం వున్నది. నవఖాళీ జిల్లా హిందూ మహాసభకు వీరు అధ్యక్షులు. అల్లరుల సందర్భంలో వీరిని దుండగీడ్లు హత్యచేశారు. ఇరుగులబెట్టడంవల్ల నైతే నేమి, కొల్లగొట్టడంవల్ల నైతే నేమి, దాదాపు ఒకవంద హిందూ కుటుంబాలు ఇక్కడ దెబ్బతిన్నవి. రాజేంద్రలాల్ గారి ఇంట ఆశ్రయంపొందిన హిందూ పురుషులందరినీ హత్య చేసిన తరువాత గూండాలు వారి స్త్రీ జనాన్ని వస్త్రహీనంగా చేసి, నానా హింసలు పెట్టినట్లు గ్రామస్థులు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

గాంధిజీ ఈ గ్రామానికి రావడం ఇది రెండవసారి. మొదట నవంబరు 16-వ తేదీన కజీర్ ఖిల్ లో మకాం వేసివుండగా ఒకసారి వచ్చివున్నారు సేవాగ్రాం ఆశ్రమవాసినిఅయిన శ్రీమతి సుశీలాపాయ్ గారు ఒంటరిగా ఇక్కడ శాంతి ప్రచారంచేసి, సహాయపడుతున్నారు.

గాంధిజీకి కాలినడకల కాళ్లమీద కొన్ని బొబ్బలెక్కినవి. జోడు లేకుండా నడవడమే ఇందుకు కారణం. రెండు కాళ్లకూ కట్లుకట్టుకున్నాడు. — యు. ప్రె.

బ్రిటన్ అమెరికా వైఖరి

(1వ పేజీ తరువాయి)

ద్యోతక మౌతున్నది. వీరి ప్రాతికూల్యం చాలవరకు నిర్హేతుకమైనది. ఇది రష్యా చేతనే ప్రేరితమైనదని కూడా చెప్పవచ్చును. అమెరికా ఆర్థిక విధానంయెడ ఈ అతివాదులలో కొందరికి విపరీతమైన విద్వేషం ఏర్పడింది. అమెరికావారి ఆర్థిక విధానంలో అతివాదులకు కొన్ని లోపాలు కనిపించవచ్చును. కాని ఇంత మాత్రాన ఇలా విద్వేషం వహించడం ఏమాత్రమూ సమర్థనీయంకాదు."

జేమ్సు ఎఫ్. బైర్నెస్సు గురించి ప్రస్తావిస్తూ, అమెరికా యొక్క ఇటీవలి చరిత్రలో ఇంతటి కార్యసాధకుడైన స్టేట్ కార్యదర్శి ఏనాడూ అగుపించలేదని ప్రశంసించాడు. నూతన కార్యదర్శి అయిన జనరల్ మార్షల్ యెడ బ్రిటిషు ఉన్నతాధికారవర్గాలకు అపరిమితమైన ఆదరాభిమానాలున్నవని వ్రాశాడు. "బెవిన్ తో ఇంతవరకూ బైర్నెస్సు ఎంత సౌ ఇలాపాయిగా ఉంటూ వచ్చాడో ఇకమీదట జనరల్ మార్షలుకూడా అంతసఖ్యతగానూ ఉంటాడని బ్రిటిషువారు ఆశించవచ్చును. కాని అయితే, ఇప్పుడొక ప్రమాదంవుంది. అమెరికా కార్యదర్శి పదవిలో జరిగిన ఈ మార్పువల్ల అమెరికా విధానం కూడా మారవచ్చునని రష్యా ఆశించి, ఈ విషయాన్ని తేల్చుకోడానికి కొంత కాలహరణం చేయవచ్చును బైర్నెస్సు ఎక్కడ పట్టు వదిలాడో ఎక్కడ పట్టుపడుతుందో,

దీర్ఘకాల పరిచయంవల్ల రష్యనులకు తెలుసును; కాబట్టి రాయబారాలలో అనవసరమైన కాలహరణకు అవకాశం ఉండేది కాదు. ఇక జర్మనీ విషయమై అతి క్లిష్టమైన రాయబారాలు జరుగనున్నవి.

బైరన్స్ స్టేట్ కార్యదర్శిగా ఉంటే మునుపటిలా గుడ్డుపాట లేకుండా, ఈ క్లిష్ట సమస్యను త్వరితంగా పరిష్కరించడానికి వీలయ్యేది.

రాయబారులను మాటి మాటికి మారుస్తూ ఉండడం శ్రేయస్కరం కాదు.

అమెరికా స్టేట్ కార్యదర్శి పదవిలో ఈమధ్య మార్పులు మరీ తరచుగాజరిగినై.

ఆంధ్రరాష్ట్ర దినోత్సవము

19 జనవరినాడే జరుపవలెను

శ్రీ పున్నయ్యశాస్త్రిగారి ప్రకటన

శ్రీ జి. పున్నయ్యశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రంగాగారు యిదే సందర్భముగా 19 తేదీన జరుపుమని ఆంధ్రమహాజనులను కోరుతూ ప్రకటనచేసిరి. దీక్షాదినంనాడు జరిగే సభలలో చేయు తీర్మానము తంతిద్వారాగాని పోస్టుద్వారాగాని జనవరి 20 వ తేదీలోగా ప్రజాపరిషత్తు అధ్యక్షునకు చేరుటకు యెక్కువఅవకాశం వుండుననియూ, 14 వ తారీఖు, పర్వదినమనే వుద్దేశ్యంతో 14 వ తారీఖున దీక్షాదినం జరుపమని లోగడ ప్రకటించితిని.

యావదాంధ్రులు, యెట్టి అభిప్రాయభేదములు లేక ఐక్యతతో జరుపవలసిన ఈ యుత్సవము విషయములో 14 వ తారీఖు 19 వ అనేభేదము లేకుండా ఆంధ్రులందరు ప్రతి పల్లెన, నగరంలోనూ, ఆంధ్రరాష్ట్రదీక్షాదినం 19 వ తారీఖున జరిపి, సత్వర ఆంధ్రరాష్ట్రము యేర్పాటు చేయుట ప్రజాపరిషత్తు విధియని తీర్మానించి సదరు తీర్మానములు న్యూఢిల్లీలోని ప్రజాపరిషత్తు అధ్యక్షునకు పండిత జవహరిలాల్ నెహ్రూగారికి, కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపాలనిగారికి వేలకొలది తంతులద్వారా జాబుద్వారా తెలుప ప్రార్థించుచున్నాను.

హైకోర్టులో గుంటూరు కేసు విచారణ

చెన్నపురి, జనవరి 11: మసీదుకు 50 గజాలలో నమాజువేళ ఊరేగింపులు జరపరాదని గుంటూరు సబ్ జడ్జి ఒక గ్రామంలోని హిందువులకు ఉత్తరువు చెయ్యగా వారు హైకోర్టులో అప్పీలు చేశారు. ఈ తగవు ముఖ్యమైనది కావడంవల్ల ఈకేసును హైకోర్టు ఫుల్ బెంచి విచారించాలని నిర్ణయిస్తూ జస్టిస్ కుప్పుస్వామి అయ్యర్, అప్పీలును ఛీఫ్ జస్టిస్ కు పంపారు.

మదరాసులో సభలనిషేధం

తమిళ ఖజగంవారు జనవరి 13 తేదీన సంక్రాంతినాడు బహిరంగసభలో హిందూ ధర్మశాస్త్రాలను కాల్చుటకు నిశ్చయించిరి. ప్రజాశాంతి రక్షణకై మదరాసు నగరంలో ఆనాడు తన అనుమతిలేనిది ఎటువంటి సభలు ఉత్సవాలు ఊరేగింపులు జరుపరాదని పోలీసు కమిషనరు ఉత్తరువు చేసెను.

హెూ అండ్ కో. కార్మికుల సమ్మె

చెన్నపురి, జనవరి 13: హెూ అండ్ కో కార్మికులు సుమారు 350 మంది నేటి నుండి సమ్మె ఆరంభించినట్లు, మద్రాసు ముద్రణాలయ కార్మికుల సంఘ కార్యదర్శి తెలుపుచున్నారు.

కేరళ సమ్మేళన

మదరాసు, జనవరి 13: ఐక్య కేరళ కన్వెన్షను నిన్న పట్నంథాను పిళ్లెగారి అధ్యక్షతను వి. పి. హాలులో ప్రారంభమయ్యెను. ఆహారశాఖ మంత్రి రాఘవమీనను గారు ప్రారంభోపన్యాసమునందు, తిరువాంకూరు, కొచిను సంస్థానములు బ్రిటిషు మలబారులు కలిసినచో 13 కోట్ల ప్రజలుగల ఏకరాష్ట్రం స్వయం సంపూర్ణగ నుండగలదు. అది ప్రశంసనీయమని సూచనచేసిరి. కాని బ్రిటిషు మలబారును మాత్రం ఒక రాష్ట్రంగా చేయుటకు కోరుట సబబు కాదు, కాబట్టి తిరువాంకూరు, కొచిను కలిసేటట్లు తగు ప్రచారం చేయాలని సూచించిరి.

ప్రత్యేక కేరళరాష్ట్ర స్థాపనకు తగు నిర్మాణ విధానం, ప్రజాపరిషత్తు సభలోని సభ్యులు సంస్థాన ప్రతినిధులతోకూడ చేరి తయారు చేయాలని, కోరుచు తీర్మానం గావించబడెను.

సాయంకాలం వేల కొలది మళయాళీలు ఊరేగింపుతో వి. పి. హాలు నుండి వచ్చి బహిరంగ సభచేసిరి. కుట్టి అమ్మాళు సభాధ్యక్షత జరిపింది.

భాషాప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటు: ప్రజాపరిషత్తు కర్తవ్యం

రాష్ట్రేతరాంధ్ర మహాసభ తీర్మానాలు

ఖర్గపురం, జనవరి 6: భారతదేశాన్ని వెంటనే భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలనీ, వివిధ రాష్ట్రాలలో వుండే భాషాధార అల్పసంఖ్యాకులకు చట్టబద్ధమైన రక్షణలు కలిగించాలనీ ప్రజాపరిషత్తును కోరుతూను, నిజాం ఆంధ్రుల విషయంలో ఆ ప్రభుత్వం అవలంబించిన దమననీతిని ఖండిస్తూను, ఒరిస్సాలోని ఆంధ్రులకు స్థిరనివాసహక్కులూ, తెలుగులో విద్యాబోధనావకాశాలూ కలిగించాలని ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరుతూనూ రాష్ట్రేతర ఆంధ్ర మహాసభవారు తీర్మానాలు చేశారు.

మహాసభ నిన్న సాయంత్రంతో సమాప్తమైంది. మహాసభకు ముందుకు అధ్యక్షుడు శ్రీ వేముల కూర్మయ్యగారినీ, ప్రారంభకుడు శ్రీ చీమలపాటి వాసుమూర్తి గారినీ పురవీధులలో ఊరేగించారు. ఊరేగింపు బహు పసందుగా, కట్టుదిట్టంగా జరిగింది. 2 వేలమంది వాలంటీర్లు ఆజాద్ హింద్ ఫౌజు బాండులయకు ఆడుతు కేస్తూ ఊరేగింపుముందు నడిచారు. సిక్కులు, ఇతర భాషాధార అల్పసంఖ్యాక జాతులవారూ వాలంటీర్లుగా పనిచేశారు. ఈప్రదేశంలోని హిందువులందరూ, స్థానిక గురుద్వారం వారూ ఊరేగింపులో పాల్గొన్నారు.

మహాసభ ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జయంతి జగన్నాధం పంతులుగారు కలకత్తా, ఒరిస్సా, హైదరాబాదు మొదలైన పలు ప్రాంతాలనుంచి వచ్చిన 20 పైచిలుకు ప్రతినిధులకూ అధ్యక్ష ప్రారంభకులకూ 10 వేల పైచిలుకు ప్రేక్షకులకూ స్వాగతమిస్తూ, ఇలా ఉపన్యసించారు:

రాష్ట్రేతరాంధ్ర మహాసభ ఆవశ్యకత యెట్టిదని పలువురు ప్రశ్నించుచున్నారు. రాష్ట్రేతరాంధ్రుల నేటి దుస్థితికి కారణం స్వరాష్ట్రం లేకపోవడమే. రాష్ట్రాంధ్రులు మనము ఉదాసీనంగా ఉన్నారంటే కారణం వారి అస్వతంత్రచింతయే యని గమనించాలి. కాన అన్యప్రాంతీయుల మధ్యయున్న ఒకకోటి యేబదిలక్షల ఆంధ్రుల, వైజ్ఞానిక ఆర్థిక, సాంఘిక దుస్థితిని బాపుటకు జరిగే సంఘటితప్రయత్నమే ఈ రాష్ట్రేతరాంధ్రమహాసభ. ఆంధ్రుడి ప్రతిభాతిశయం దశదిశలా ప్రజ్వలింపచేయాలి అంటే, రాష్ట్రేతరాంధ్ర మహాసభకు మనం చక్కటి పునాదులనువేసి, స్వయంశక్తిని అభివృద్ధిపరచుకోవాలి. జాతీయ ఔన్నత్యానికి అవసరమైన స్వతంత్రాలోచనాదీక్ష కలిగివుండాలి. ఐక్యతాభంగం కలుగజేసే కుటిలకతులను, మత విద్వేషాలను పారద్రోలుటకు ప్రయత్నించాలి.

మన స్వభావంలో ప్రత్యేకత లేనట్లయితే రావణుడు వచ్చినా మన ఉన్నతికి తోడ్పడదు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకొక నిదర్శనం. ఇది మన ప్రత్యేకసంస్థ. దీని నిర్మాణం జరిగి రెండు పుష్కరాలు కావస్తోంది. దీనికి ఇంతవరకు ఎన్నో లక్షలు వెచ్చించారు. కాని ఇది ఏవిధంగా ఆంధ్రుల గౌరవాతిశయాలను విస్తరింపజేసి, ఆంధ్ర సంస్కృతియొక్క విశిష్టతని స్పష్టపరుపగలిగింది? ఏ విధంగా ఇది అఖిల భారత విశ్వవిద్యాలయ శ్రేణిలో అగ్రస్థానానికై కృషిచేస్తోంది? కాశీ విద్యాలయానికిగల యాశస్త్వెందూ మండలాన్ని ఆకర్షించే శక్తి దీనికెందుకుండకూడదు? ఉస్మానియా యూనివర్సిటీవలె దేశభాషలో బోధించే ఖ్యాతి దీనికెందుకు రాకూడదు? ఏదో ఒక్క విషయంలోనైనా ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకం కాగలస్థితికి మనమెందుకు నోచుకోకూడదు?

మన ఉన్నతికి అత్యుత్తమ పద్ధతిని తోడ్పడగల ఒక స్వతంత్రసంస్థ వుండాలి. కాని సర్వకాల సర్వావస్థలయందు మనం దక్షిణాదికుక్కగా చూస్తూవుండరాదు. ఆర్థికంగానే కాకుండా, వైజ్ఞానికంగా, సాంఘికంగా, రాజకీయంగా, "ఆంధ్రుడు స్వతంత్రాలోచనా పరుడు" అని నిరూపించాలి.

మన నాయకులయొక్క జీవితాశయం ఆంధ్రోద్ధరణమే ఐయుండాలి. ఆంధ్రత్వభారతీయత్వాలకి వుభయతారక అనుసంధానం సమకూర్చే ఒక సమ్యగ్దృష్టి మరి ఇతర ఉత్తమ నాయక లక్షణాలూ వారిలో వుండాలి. అటువంటి ధీరుణ్ణి మనం సాధ్యమైనంత జాగ్రత్తగా కాచికడపోసి సంతృప్తిపడిన మీదట మన నాయకునిగా ఎన్నుకొని అతని వెనక అందరమూ ఒక్కమాటగా నడవాలి. ఈ మన సదాశయ ఉద్యమాన్ని ఉత్తేజితం చేయడానికి అత్యవసరమైన ఒక క్రమశిక్షణ మన కబ్బుతుందనే ఆశిస్తున్నాను.

మన భాషను, కళలను ప్రత్యేకతను నిల్పుకొనడానికి యెన్ని అడ్డంకులైనా దాటాలని ఆంధ్ర సోదరులను హెచ్చరిస్తున్నాను.

రాష్ట్రేతరాంధ్రుల విద్యాసౌకర్యాలకు ఎంతో పాటుపడుచున్న సంస్థ, తెలుగు విద్యాపీఠము. ఇట్టి మహత్తరమైన మహాసభను సమావేశపరచుట, ఖర్గపూరు ఆంధ్రుల మహాభాగ్యము. తెలుగు విద్యాపీఠము సర్వతోముఖముగా అభివృద్ధిచెందుట రాష్ట్రేతరాంధ్రుల కళాపోషణకు ముఖ్యము — ఆంధ్ర మహాజనులందరు ఈ సంస్థకు తగిన చేయూత సహాయము యిచ్చి అన్ని విధముల తోడ్పడుదురని విశ్వసించుచున్నాను.

ఆహ్వాన సంఘము తరఫున మిమ్ములను సభలో పాల్గొని దిగ్విజయముగా జరిగింప వేడుచున్నాను.

అనంతరం ప్రారంభ, అధ్యక్షోపన్యాసాలు (నాటి నిన్ననే ప్రకటించాము) జరిగాయి.

అనంతరం దివమర్తి రామస్వామి, వడ్లపట్ల గంగరాజుగార్లు సభలో ఉపన్యసించారు. ఎన్. నక్షత్రమ్మగారు స్త్రీల సమస్యలను గురించి ఉపన్యసించారు.

తర్వాత, రాష్ట్రేతరాంధ్ర మహాసభ కార్యవర్గ ఎన్నిక జరిగింది. కలకత్తా వాస్తవ్యులు శ్రీ పి. ఎన్. నారాయణగారిని అధ్యక్షునుగా, చీమలపాటి వామనమూర్తి గారిని ప్రధాన కార్యదర్శిగా, అన్ని ప్రాంతాలకూ చెందిన మరి 19 మందిని సభ్యులుగా ఎన్నుకొన్నారు.

తీర్మానాల పూర్తిపాఠం

మహాసభ వారు చేసిన తీర్మానాల పూర్తి పాఠం ఇది.

(1) భారతదేశాన్ని వెంటనే భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించుటకు వ్యతిరేకంగా ఈ మధ్య వెలువడిన అభిప్రాయాలు భయాందోళనలు కలిగిస్తున్నాయి. ప్రజాపరిషత్తు సభ్యులు అందరూ భాషా, సంస్కృతులు ఆధారంగా రాష్ట్రాలను పునర్విభజించాలన్న సూత్రం ఆమోదించాలనీ, పరిషత్తు తిరిగి సమావేశమైనప్పుడు ఆంధ్రరాష్ట్రంతోపాటు కొత్త రాష్ట్రాలన్నిటినీ పేర్కొనే తీర్మానం జరిగేందుకూ, ఆ విభజన అమలు అయ్యేందుకు అవసరమయిన సంఘాలు ఏర్పాటు అయేందుకూ గట్టి కృషి చేయాలనీ ఈ సభవారు కోరుతున్నారు.

(2) ప్రజాపరిషత్తు సభ్యులు వివిధ రాష్ట్రాలలో వుండే భాషాధార అల్పసంఖ్యాకుల సమస్యా తీవ్రతను గమనించి, వారి హక్కుల సంరక్షణకు, తగిన చట్టబద్ధమైన అవకాశాలు కలిగించాలని ఈసభవారు కోరుతున్నారు. పరిషత్తు ఏర్పాటు చేసిన అల్పసంఖ్యాక సమస్యా విచారణ సంఘ సభ్యులు, అల్పసంఖ్యాకులంటే భాషాధార అల్పసంఖ్యాకులు కూడా లెక్కకు వస్తారని నిర్ణయించాలని ఈ సభవారు కోరుతున్నారు.

(3) భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలోనూ, సంస్థానాలలోనూ, దేశాంతరాల ఉండే ఆంధ్రుల రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యావిషయక అవసరాలను గమనించి, ఆంధ్ర మహాసభతో కలిసిమెలిసి తత్కృషి చేసే నిమిత్తం 'రాష్ట్రేతర ఆంధ్రమహాసభ' అనే పేరుతో ఒకసంస్థను నెలకొల్పడానికి తీర్మానించడమైనది.

ఈ తీర్మానాలతర్వాత, నిజాము, ఒరిస్సాలలోని ఆంధ్రుల విషయమై తీర్మానాలు జరిగాయి.

పత్రికా ప్రదర్శనం

మహాసభ సందర్భంలో జరిగిన పత్రికా ప్రదర్శనలో 200 పత్రికలు ప్రదర్శితమైనాయి. ప్రదర్శన ప్రారంభోత్సవం శ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. చిలకమర్తి పర్తి నారాయణాచార్యులుగారు ప్రారంభోపన్యాసం చేశారు.

వైజ్ఞానిక మహాసభ

శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి అధ్యక్షతనే వైజ్ఞానిక మహాసభ జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన గంటిజోగిసోమయాజులుగారు ప్రారంభోపన్యాసం చేశారు.

గ్రంథాలయ మహాసభ

గ్రంథాలయ మహాసభ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి అధ్యక్షతను జరిగింది. వారు అధ్యక్షోపన్యాసంలో ఈ ప్రాంతాలలో గ్రంథాలయోద్యమవ్యాప్తి ఆవశ్యకతనుగురించీ, సంచార గ్రంథాలయ ఉపయోగంగురించీ నొక్కి వక్కాణించారు. ఒక గ్రంథాలయం స్థాపించి ఈ ఉద్యమమంతా నిర్వహించేందుకు ఒకసంఘం ఏర్పాటుచేస్తూ తీర్మానం చేశారు.

సన్నని నూలులలో నాణ్యము ముఖ్యము

నూలు నేతయొక్క నాణ్యమునకు 65 సంవత్సరములకు పైగా ఖటావ్ పెట్టినది పేరుగానున్నది. ఈ ఖ్యాతి ఖటావ్ మిల్లులలో తయారగు సన్న నూలులలో సంపూర్ణముగా విదితమవుతున్నది. వాటి గట్టితనమూ, నమ్మకమూ సంపూర్ణముగా రుజువయినవి.

ఖటావ్ నూలు

సింగిల్ కౌంట్సు 60 మొదలు 150 వరకు. బూడిద రంగువి, తెలుపు చేసినవి.

డబుల్ కౌంట్సు 2/140వరకు బూడిద రంగువి, రంగు వేయబడినవి, తెలుపు చేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

ఖటావు మెకంజీ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్

మిల్సు: బైకల్లా, బొంబాయి. ఆఫీసు: లక్ష్మీ బిల్డింగు, బెలార్డుపియర్, ఫోర్టు, బొంబాయి.

సంతోషకరమైన

సంక్రాంతికి

హృదయపూర్వకమైన అభినందనములు

ఇంతవరకు మా యందు ఆదరాభిమానములను చూపుచున్న అభిమానులందరికి కృతజ్ఞతను తెల్పుచుము, వారి యభిరుచికి తగినట్లు వారి కందుబాటులో నుండు యింకను మేలిరకము వస్త్రములను మేము తయారుచేయగలుగునట్లు తోడ్పడగలందులకు కోరుచున్నాము.

మదరాసు హ్యాండ్ లూం వీవర్సు ప్రావిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్,

6-ఏ, పుడ్సు రోడ్డు, మౌంట్ రోడ్డు, మదరాసు.

దగ్గుకు ప్రబల విరోధి.

గ్లైకోడిన్-టెర్ప్-వసాకా

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్., బరోడా.

AL.402

రేషనింగు నిబంధనలు

మీకు జ్ఞాపక మున్నదా?

మీ రేషను కార్డును పాడుచేయవద్దు. దానిపైగల వ్రాతలను మాపివేయవద్దు.

ఇతరుల కార్డును వుపయోగించవద్దు.

అధిక రేషనులను పుచ్చుకోవద్దు.

నిర్ణయింపబడిన దుకాణము వద్ద గాక, యితరుల వద్ద కొనవద్దు.

మీ కార్డును యితరుల కీయవద్దు

మదరాసు ప్రభుత్వ సమాచార ప్రచురణశాఖ డైరెక్టరు ప్రకటన

MGK 207.G

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నివర్ పెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, వరతులకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:

FEDERAL INDUSTRIES, No. 330, Lahore. 2 (2-88)

ఈ దేశం మనది కాబోతోంది

మన బట్టా, మన తిండీ మనమే తయారుచేసుకొనే అవసరం పెట్టిదో మన ఆరోగ్యం కూడా మన మందులతోనే బాగుచేసుకొనుటయూ నట్టిదే.

ప్రబల మూలికాసారము

జె.డబ్ల్యూ. డిపోస్

గ్రైప్ టానిక్

విదేశపు మందులేమీ కలియనిది, పిన్నలకే గాక పెద్దలకు కూడాను. వివరాలన్నీ మందులో గలవు. మొదటి సీసాతోడుకే గుణము కనిపించి విదేశవస్తు వ్యామోహమును నివారింపగలదిదియే.

సీసా 1-కి రు 1-8-0.

నమూనా 1 ఔన్సు సీసా 0-5-0.

అన్ని అంగళ్ళలోనూ దొరకును.

సోల్ యేజంట్లు:

వి. యస్. నారాయణ సన్సు, హెడ్ ఆఫీసు, కాకినాడ.

వి. రాజగోపాలన్, ఇద్రిస్ వీధి, జి. టి. మద్రాసు.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, నవాయు వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

ఆటోమటిక్ అలారం పిస్టల్



దొంగలను, దోపిడీ గాండ్రను, అడవి మృగములను బెదరించుటకు, ఆటకు, నాటకములకు పనికివచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఒకసారి 6 గుండ్లు ప్రేలును ఖరీదు రు 12/-లు స్పెషల్ రు 15/-లు. ప్యాకింగు పోస్టేజి వేరు, నచ్చకపోతే ఖరీదు వాపసు.

STANDARD WATCH CO.

P. B. No. 11419, Calcutta (A/M)

ఉబ్బసం మందు

చిత్రకోట కాంత్రీమూలిక 5-2-47 పూర్ణిమనాడు ఒకమోతాదు తినుటవలన ఉబ్బసం నయమగును జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Manager, SRI SEWA MANDAL, P.O. CHITRAKOT, U. P.

18 CT. ROLLED GOLD GUARANTEED FOR 10 YEARS

బజారులో దొరికే అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోనూ ఉత్తమమైనవి. అన్నిరకాల అభిరుచులకు తగిన డిజైనులు. ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను. వరతులకు, సచిత్రమైన ఉచిత కేటలాగుకు యీక్రిందివారికి వ్రాయుడు:

N. KRISHNAPPAIA & Co., Kadri Road MANGALORE (S. I.)

Copyright: J. C. Eno Ltd. JWT



లోహటం పనివాడు

ఎగిరి పడుతుండే విస్ఫులింగాలనుంచి పరిరక్షించే ఇనుప శిరోకవచాన్ని, చేతితొడుగులనూ ధరించిన [illegible] పనివాడు లోహపరిశ్రమల ఉత్పత్తిని నానాటికి విస్తారంగా పెంపొందిస్తున్నాడు.

జ్వలించే వాయువులనుంచిగాని ఎలెక్ట్రిక్ ఆర్కులనుంచిగాని రసాయనిక ప్రతి క్రియలనుంచిగాని ఉద్భవించే అత్యధికమైన ఉష్ణము నుపయోగించి యితను లోహపు భాగాలను కరిగించి అతికించి ఏవి [illegible] బలిష్టంగానూ చేస్తున్నాడు. ఇతని నేర్పరితనం పరిశ్రమకు ముఖ్యంగా విమానము, మోటారుకార్లు, సైకిళ్లు ఉత్పత్తి చేసేవారికి అత్యావశ్యకం.

భారతదేశమంతటా మంచిరోడ్లు నిర్మింపబడినదాకా ఎద్దుబండిపోయి మోటారులారీ పల్లెకిపోయి సైకిలూ రావచ్చు. అప్పుడు భారతదేశ గ్రామజీవితపు ఒరవడి నేడు జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధికి అవసర పదార్థముల తదితర వస్తువుల అధికోత్పత్తితో సమానంగా వుంటుంది.

లోహటం పనివాడూ, అతను పనిచేసే పరిశ్రమలూ రాకపోకలకు బండ్లను ఉత్పత్తి చేస్తవిగాని, వీటిని ప్రశస్తంగా వినియోగ పెట్టాలంటే భారతదేశానికి మంచిరోడ్లు అత్యవసరం.

పారిశ్రామికాభివృద్ధికి భారతదేశానికి మంచిరోడ్లు అవసరమనే నమ్మకంతో బర్మాషెల్ వారు ప్రకటించినది.

BURMAH-SHELL OIL STORAGE AND DISTRIBUTING CO. OF INDIA LTD. (INCORPORATED IN ENGLAND). GA/BS/7

ఆ దగ్గును, శైత్యమును మాన్పకొనుడు

కాపు గల్గించు దగ్గులు, శైత్యములు సత్తువను పోగొట్టి, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులకు దించును. అందుచే, క్రిమి సంహారక యగు పెప్సు బిళ్లలను వాడి ఆ దగ్గులను, శైత్యములను పోగొట్టుకొనుడు.

పెప్సు మీ నోటిలో కరిగి గొప్ప ఔషధ వాయువుగా మారును. అది మీ ఉచ్ఛ్వాస, నిశ్వాసములతో ఊపిరితిత్తులలోనికి పోవును. ఈవిధముగా పెప్సు, గొంతు, రొమ్ము జబ్బులను పోగొట్టి, మంటను తగ్గించి, దగ్గులకు, శైత్యములకు, రొమ్ము పడిశమునకు, ఇన్‌ఫ్లుయంజాకును, అమోఘమైన నివారిణి యని రుజువు చేయును.



పెప్సు గాజు సీసాలలో ప్యాకింగుచేయబడి, సీలు చేయబడును. కార్కు క్రిందు, ఉపయోగించు విధానము కూడ పంపబడును.

ఏజెంట్లు: దాదా అండు కో., పి. టి. మద్రాసు.

పెప్సు వాడుడు.

PEPS

దగ్గు నివారకము మరియు ఆఘ్రాణగుళికలు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

వాగన్ లోడ్లలో ఎరువులు, నూనె పిట్టు, ఎముకలపిట్టు (ఎరువుకు) రవాణా చార్జీ లక్రొత్త స్కేలు

పైన తెలిపిన వరుసలు, ఈ రైల్వేమీద లోకల్‌గాను, ఇతర రైల్వేలకును, పోవు రేట్లలో 1947-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేదినుండి క్రొత్తస్కేలు ప్రవేశపెట్టబడును.

ఈ క్రొత్త స్కేలు "స్పెషల్ క్లాసు ఏ" 200 మైళ్లవరకు ప్రస్తుతమున్న /F షెడ్యూలుకు సమానముగాను, 200 మైళ్లు పైబడిన దూరమునకు ప్రస్తుతపు రేట్ల కంటె తక్కువగాను వుండును.

మరిన్ని వివరములు దిగువ సంతకముదారునుండి తెలిసికొనవచ్చును.

మద్రాసు,
4-1-1947.

R. J. J. PERRY,
Chief Commercial Manager.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు క్యూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లి॥
విశాఖపట్టణము.

విశాఖపట్టణము రేవునుండి జనవరి 18, 28-వ తేదీలను రంగూనునకు పోవుటకు ఏర్పాటుకాబడిన "ఎక్మా" స్టీమరు కొన్ని తాత్కాలిక కారణములవలన ప్రయాణము ఆపుచేయడమయినది.

ది కోరమాండల్ కంపెని లిమిటెడ్.,
ఏజంట్సు.

కొయ్యస్క్రూలు 1/2"×4" & 5"

ఇప్పుడు మేము 1/2"×4"&5" కొయ్యస్క్రూలు గ్రోసు రు 0-12-0 కు మా ఖాతాదారులకు సప్లయిచేయగలమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మా యితర ప్రాడక్టులు

కొయ్యస్క్రూలు 1/2" నుండి 2" వరకు.
మెషీన్ స్క్రూలు 1/8", 5/32", 3/16", 1/4" డయామీటర్లు.
టిన్‌మాన్సు రివెట్లు నెం. 6 నుండి 20 వరకు.

Universal Screw Factory,
Chheharta, (Amritsar)

Tel : "RISINGSTAR" ఫ్యాక్టరీ : రంగూన్.

ధరల జాబితా 1-1-47

ఏ. రంగస్వామి చెట్టి,

జూయలర్ - బిగ్‌బజార్ - తిరుచునాపల్లి.

రతి 1-కి సైజులు	స్పెషల్ క్వాలిటి			ఫస్టు క్వాలిటి			సెకండ్ క్వాలిటి		
2½, 3 Per 100	70	0	0	65	0	0	60	0	0
3½, 4 ,,	60	0	0	55	0	0	50	0	0
5 ,,	55	0	0	50	0	0	45	0	0
6 ,,	50	0	0	45	0	0	40	0	0
7, 8 ,,	47	0	0	44	0	0	37	0	0
9, 10 ,,	43	0	0	40	0	0	34	0	0
11, 15 ,,	40	0	0	37	0	0	32	0	0
20 ,,	38	0	0	35	0	0	30	0	0
30 ,,	30	0	0	28	0	0	25	0	0

వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. | రేట్లు మారవచ్చును.

అసలైన రంగూన్ "బర్మా రైజింగ్ స్టార్ డైమండ్లు" దొరకును.

ఒక్కసారి ఆర్డరు యిచ్చి చూడుడు. పవిత్రమైన ధరల జాబితాకు వ్రాయుడు.

స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారాలు

కడపలో డేనియల్ థామస్ గారి ఉపన్యాసము

కడప, జనవరి 7: "స్థానిక సంస్థలు ప్రభుత్వానికి కేంద్రం, చేతులూ కాళ్లూను. ప్రజలకు సేవచేయుటలో ఈ సంస్థలు ప్రభుత్వ ఏజంట్లుగా ఉండాలి. ప్రజలకు బాగా సేవచేయుటకై, జిల్లాబోర్డులకూ మునిసిపాలిటీలకూ, పంచాయతీ బోర్డులకూ ఎక్కువ అధికారములను ఒసగి ఎక్కువ బాధ్యతలను కలుగచేయవలెనని ప్రభుత్వమువారు తీర్మానించి వున్నారు. అను భావములను నిన్నటిదినము కడప మునిసిపల్ సంఘమువారు ఒసగిన వినతిపత్రమునకు జరుగుచెప్పుచూ స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ డేనియల్ థామస్‌గారు వెలిబుచ్చారు.

కడప మునిసిపాలిటీవారు మంత్రిగారికి వినతిపత్రం సమర్పిస్తూ, ప్రస్తుత మంత్రివర్గము ఎడల సంపూర్ణ విశ్వాసము వెలిబుచ్చి, సంపూర్ణ సహకార మొసగెదమని తెలిపారు. మునిసిపాలిటీల ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు చైర్‌మన్లకు, మునిసిపల్ సంఘములకు బాధ్యులుగా ఉండేటట్లు చేయవలెనని కోరారు. కడప పట్టణములో దక్షిణభాగమున ఉండు ప్రజలకు త్రాగు నీరు సప్లయిచేయుటకై ఒక ఎత్తైన రిజర్వాయరు అవసరముగా ఉన్నదనీ, నీరు సప్లయి చేయు గొట్టములను మార్చవలసి ఉన్నదనీ, దీనిని త్వరలో నెరవేర్చవలెననీ గండివాటర్ వర్క్సు వద్ద ఆయిల్ ఇంజను నెలకొల్పుటకు రు 20,000/- ఒసగవలెననీ, డ్రేయినేజి స్కీమును ఈ పట్టణములో త్వరలో ప్రవేశపెట్టవలెననీ, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థలము చాలనందున నూతన కట్టడములకు గ్రాంటు విరివిగా ఒసగవలెననీ, కడపలో ఒక ఆర్ట్సు కళాశాల, వైద్య కళాశాల స్థాపింపవలెననీ కోరారు.

మునిసిపల్ ఆఫీసు ఉద్యోగులు కూడ ఒక వినతిపత్రము సమర్పించారు.

మంత్రి థామస్‌గారు వినతి పత్రాలకు సమాధాన మిస్తూ, మునిసిపాలిటీలను, జిల్లా బోర్డులను స్వయముగా చూచి, ప్రజలతో ప్రత్యక్షసంబంధము కలిగించుకొని, వారి కష్టసుఖములను గమనించుట తమ విధి అనీ, ప్రస్తుత పరిపాలనకును, ముందు పరిపాలనకును చాల వ్యత్యాసమున్నదనీ, అన్నారు. ప్రస్తుత పరిపాలన ప్రజాప్రతినిధులతోను, ప్రజాసేవకులతోను సాగింపబడుచున్నదనీ, మంత్రివర్గమువారు ప్రజాసాంగత్యముతో ప్రత్యక్ష సంబంధము కలిగిఉన్నారనీ, ప్రజల యోగక్షేమములను స్వయముగా తెలిసికొనుటకు కుతూహలపడుచున్నారనీ, అందువల్ల ప్రస్తుత విధానములో ప్రజలకును, మంత్రివర్గమువారికిని ఎలాటి అభిప్రాయభేదములు లేవనీ అన్నారు.

మునిసిపల్ సంఘములను ఎక్కువ అధికారములు కావలెనను విషయముపైన మాటలాడుతూ సామాన్య ప్రజలకు స్థానికసంస్థలపై విశ్వాసము లేకున్నదనీ, ప్రజలను పీడించుటకై ఈ సంస్థలు స్థాపింపబడినవనీ, పన్నులు వసూలుచేయుట, ఎన్‌క్రోచిమెంటు ఛార్జీచేయుటకే ఈ సంస్థలు ఉన్నవను భావములు ప్రజలలో ఎక్కువగా ఉన్నవనీ అన్నారు. ప్రజాసేవ ఎక్కువగా చేయుటకు స్థానికసంస్థలకు ఎక్కువ అధికారములను ఒసగవలెనని ప్రభుత్వమువారు తీర్మానించుకొని ఉన్నారని చెప్పారు. ఎక్కువ అధికారములు ఒసగినతర్వాత బాధ్యతలు కూడ ఎక్కువ అగునను విషయము ఎవ్వరు మరువరాదని హెచ్చరించారు.

మునిసిపల్ ఆఫీసు ఉద్యోగులకు ప్రత్యుత్తరమిస్తూ, వారి జీతనాములను, ఎక్కువచేయుటకూ, పైనదస్తులకుపోవుటకు అవకాశాలు కలిగించుటకూ మంత్రివర్గమువారు యోచిస్తున్నారనీ, స్థానికసంస్థల ఉద్యోగులనందరినీ ఒక శాఖగా మార్చి, ఆ శాఖలో లోయర్ డివిజన్ గుమాస్తాగానుండు వ్యక్తి, లోకల్ బోర్డుల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు పదవికి వచ్చుటకు ఏలాటి ఆటంకములు లేకుండా చేయుటకు ఏర్పాటులు చేయ సంకల్పించినారనీ, స్థానిక సంస్థల ఉద్యోగులకు అర్థసాధన మొసగి నూతనోత్సాహ పూరితుల చేయవలెనని తీర్మానించుకొనినారనీ అన్నారు.

హిందూ ముస్లిం సఖ్యత ఆవశ్యకత

"నేడు మనవమున్న ఇండియాదేశమునకు మాత్రమే అన్వయించుటలేదు. పండిత జవహర్లాల్ నెహ్రూగారు నూతన కలలు కంటున్నారు. సర్వస్వతంత్ర్యాలు వీక్షిస్తున్నారు. ఆసియా ఖండమంతా ఒక సంయుక్త ఖండమై, ఆ సంయుక్త ఆసియాలో హిందూదేశము ఉన్నతస్థానము ఆక్రమించి ప్రపంచం అంతటిని శాంతిమార్గములోనూ, అభ్యుదయపథంలోను నడుపవలెనని

సంపాదక లేఖ:

ఖాదీ ఉత్పత్తి

అయ్యా,

మనరాష్ట్రంలో ఖాదీఉత్పత్తి ఇంతవరకూ చర్కాసంఘంవారి యాజమాన్యానా, ప్రత్యేకవ్యక్తుల యాజమాన్యానా జరుగుతున్నది. చర్కాసంఘంవారు లోగడ ప్రత్యేకవ్యక్తులకు ధృవపత్రాలిచ్చేవారు. 4, 5 ఏండ్లయి అది నిలిపివేశారు. అప్పటినుంచీ ప్రత్యేకవ్యక్తులు ధృవపత్రాలు లేకుండానే ఉత్పత్తి సాగిస్తున్నారు.

ఇప్పుడు ప్రభుత్వంవారు ప్రత్యేక వ్యక్తులకు ఉద్వాసన చెప్పి, ఉత్పత్తిఅంతా చర్కాసంఘం యాజమాన్యాన జరగాలని నిబంధించబోతున్నట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంలో ప్రభుత్వంవారు ఈ దిగువ అంశాలు గమనించి న్యాయమగు నిర్ణయం చేయడం కనీసకర్తవ్యం.

వడుకునూలూ, సర్టిఫైడ్ ప్రాంతాలలో చాలామితంగా మాత్రమే తయారవుతున్నది. చర్కాసంఘంవారూ, ప్రత్యేక వ్యక్తులూ ఈ ప్రాంతాలలోనే ఉత్పత్తి చేస్తున్నారు. అట్టివి చాలా కరువుగా వున్న ఈరోజులలో ప్రభుత్వంవారు, ఇదివరకు ఖద్దరు ఉత్పత్తి జరగని ప్రాంతాలలో కూడా కట్టుబట్టమైన ప్రణాళికతోనూ, ధనసహాయం తోనూ ఉత్పత్తి దోహదమిచ్చుట చాలా అవసరము. అంతేకాని ఖద్దరు ఉత్పత్తే వృత్తిగా పెట్టుకొని, ఉద్యమ ప్రారంభంనుంచీ అదే జీవితాశయంగా, జీవసాధారంగా నిర్వహిస్తున్న వారిని తొలగించ తలపెట్టుట ఘోరమే కాక ఇప్పుడు జరుగుతున్న ఉత్పత్తి కుంటుపడి ఖద్దరు మరీ అధికంకూడా కావచ్చును. ఇదికాక ప్రభుత్వం ఖద్దరు ఉత్పత్తిని ఒకే ఒక సంస్థకు గుత్తకివ్వడం వాంఛనీయముకాదు. ఇట్టి గుత్త పద్ధతి ఉత్పత్తిదారులకూ, వినియోగదారులకూ, కూడా అనర్థకరమని అభిజ్ఞుల అభిప్రాయం.

కనుక ప్రభుత్వంవారు ప్రత్యేక వ్యక్తులు సాగిస్తున్న ఉత్పత్తికి ఆటంకం కలిగించకుండా, వారి వ్యాపారానికి ఎట్టి హానీ కలగకుండా చూడవలసిందని కోరుతున్నాను.

టి. వి. పెద్దిరాజు,
ఆం. రా. ఖా. ఉ. వి సంఘం కార్యదర్శి

* * *

మలేరియా ప్రాబల్యం

అయ్యా!

పత్తికొండ తాలూకాలో మలేరియా జ్వరాలకు గురియై, వైద్యసహాయం లేమిచే చాలా గ్రామాలలో జనాభా క్షీణిస్తున్నది. మండగిరి, కప్పట్రాళ్ల, చెన్నంపల్లె, వేముగోడు గ్రామాలలో మలేరియా తీవ్రంగావుంది. వ్యవసాయ కూలీలు కాని, రైతులు కాని దొరకక చాల భూమి బీడుపడింది.

ప్రభుత్వం ఈ గ్రామాలకు మలేరియా జ్వరాలను పోగొట్టే క్వైనా మందును విరివిగా సప్లయిచేసి, ప్రజానీకాన్ని రక్షించాలి.

శ్రీకర క్షేమశర్మ,
పత్తికొండ.

* * *

తెలుగు పత్రికలు

అయ్యా! తెలంగుభాషలో ప్రకటితమవుచున్న పత్రికల వివరాలు, అడ్రెసులు వివిధ గ్రంథాలయాలు, పఠనమందిరములు, చదువరులు కోరుచున్నారు. అందుచే యిపుడు ప్రకటన అవుతున్న తెలుగు పత్రికల వివరములతో కరపత్రం వేస్తే బాగుంటుందని తలుస్తున్నాను. కావున దయచేసి తెలుగు పత్రికాధిపతులు తమ తమ పత్రికల సంచికలతో, చందా మున్నగు వివరాలు అందచేయ ప్రార్థన.

వావిలాల గోపాలకృష్ణయ్య,
సత్తెనపల్లి.

అనియతాహారఫలితము

చాలినంత శరీరవ్యాయామము మొనర్పక, మామూలు భోజనముచేయు మేధాజీవులు బుద్ధితో శ్రమించువారు, సాధారణముగా దీర్ఘమలబద్ధకముతో బాధపడుచుందురు. అధికముగా పప్పుకూరగాయలు, లివర్ జైన్ కల్ల ఈస్థితి చక్కబడును. St. L.

ఇండియా స్వంతము
మీస్వంతం కూడ.



నూతన సంవత్సరమునకు

భావి ఆశలకు, వాటికితగిన ఏర్పాట్లుచేయుటకు సాంప్రదాయానుసారముగా వినియోగింపబడిన ఈ సుసమయములో ప్రపంచమునందంతటనుండు మామిత్రులపై మా ఆలోచనలు సహజముగా మరలుచున్నవి.

చాలకాలమునుండి పార్కర్ "51" కలమును కొనవలయునను మీఅపేక్షను మేముగ్రహించియున్నాము. అయితే అందరి కోరికలకు తగినట్లు తయారు చేయజాలక యున్నాము. కారణము, తొందరపడి తయారుచేయుటకు మాకు ఇష్టములేదు.

మా విషయమును గ్రహించి ఓపికపట్టిన మీ సహన శక్తిని ఎక్కువగా కొనియాడు చున్నాము.

1947 సం॥లో పరిస్థితులు కుదురుకొలది మీ డీలరులకు ఎక్కువ పార్కర్ "51" కలములను పంపగలమని ఆశించుచున్నాము. మరియు ఇంతకుముందువలె నేర్పరులచే సున్నితమైన కలములను తయారు చేయించగలమని ఖరారుగా చెప్పగలము....ఎప్పుడూ తొందరపడి పని చేయజాలము.

రాబోయే సంవత్సరములో మనమందరము ఎక్కువ కృషిపడవలసి వచ్చును. ఇంతవరకు వేచియుండి ఇప్పుడు లభించిన ఈకలముతో మీ వృత్తులలోని శ్రమతగ్గుగాక, దానిఫలితము మిమ్ము పురిగొల్పుగాక.

ది పార్కర్ పెన్ కం॥ జేన్స్‌విల్, విస్‌కాన్‌సిన్, యు.ఎస్.ఏ.

పార్కర్ "51"

చిల్లర ధరలు

		కలము		పెన్సిలు	
పార్కర్	"51" బంగారపు మూత	రూ.	63	రూ.	31-8
పార్కర్	"51" వెండి మూత	రూ.	53	రూ.	21-0
పార్కర్	"51" లస్ట్రలాయ్ మూత	రూ.	53	రూ.	21-0
పార్కర్	మేజర్ వాక్యుమ్యాటిక్	రూ.	37	రూ.	16-14
పార్కర్	జూనియర్ వాక్యుమ్యాటిక్	రూ.	21	రూ.	15-9

ఫ్యాక్టరీ సేల్స్ రెప్రసెంటేటివ్స్:
జార్జ్ కి సేమూర్ (ఇండియా) లి॥
బొంబాయి - కలకత్త - కరాచి
మదరాసు - లాహోరు - ఢిల్లి

Copyright: Parker Pen Co. JWT.

స్టేషనరీ

4 డజనుల అయిటములకంటె యెక్కువ కలిగి, పేరొందిన "బ్రైటన్" బ్రాండు, స్టేషనరీసామానులకు ప్రతిపట్టణములోను, నగరములోను ఏజంట్లు కావలెను. ధారాళమైన కమీషను, జీతము యివ్వబడును. ఏజన్సీకి, కాంప్లిమెంటరీ ... ముఖ్యమైన అయిటముల శాంపిల్సు ... తగ్గింపుధరలకు ...

DEWAN BROTHERS, (Imports & Exports) Stationary Dept, P. O. Box No. 1192, Bombay,

మద్రాసు రేసులు

1946-47

జనవరి మీటింగు

18-1-47 శనివారము

సంతోషకరమైన

సంక్రాంతికి

అభినందనములు

ఎస్. విశ్వనాథం అండ్ కంపెని

సోల్ ప్రొప్రయిటర్లు

శ్రీ విస్ పెర్ఫ్యూమరి వర్క్సు & కలాప్రాడక్టులు.

మా స్పెషాల్సు:

శ్రీ విస్ ఆమ్లా తలనూనె, కలాసిరాలు

త్యాగరాజు శతవార్షికోత్సవము

రాజమహేంద్రవరం సభలో ప్రముఖుల ప్రసంగాలు

రాజమహేంద్రవరం, జనవరి 12: ఆంధ్రగాన కళాపరిషత్తు ఆధ్వర్యమున త్యాగరాజు శతవార్షికోత్సవాలు నిన్న సుక్కడ న్యాయమూర్తి వింజమూరి గోవిందరాజాచారిగారి ఆధ్యక్షతను జరిగినవి. సంగీతకళానిధి టి. వి. సుబ్బారావుగారు ఉత్సవాల ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ సుబ్బారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో ఇలా చెప్పారు.

ప్రపంచము యొక్క చారిత్రక వైభవము అందలి మహనీయుల విజ్ఞానవికాసములతో స్థిరరూపము గలదిగా నుండును. అట్టి మహనీయుల ఔన్నత్యము, రాజకీయ క్రియాశూరత్వము, ఆధ్యాత్మికపరిణతి-కవితాది కళాశిల్పము అను విభాగములతో రాణించును. అందును వారివారి క్రియాతంత్రములు అనిత్యములైనను. ఆధ్యాత్మికసంస్కృతి మాత్రము నిత్యరూపమై విశేషించి వారి కవితయందు వెలుగు నిచ్చుచుండును. అట్టి కవిత ఆపాతమధురమగు సంగీతకళతో మేళన మయ్యెనేని, పండితపామరహృదయరంజకమై, విశ్వమున నిత్యనాదాయుతరూపమున చిరస్థాయిత్వము నేర్పరచుకొనును.

ఇట్టి వికాసములలో శ్రీ త్యాగరాజుని ప్రతిభ సర్వతోముఖమును, నిరుపమానమును అయియున్నది. లోకమందు వివిధజ్ఞాన శాఖలలో ఆరితేరిన మహనీయులయందు ఒకరికి ప్రతిగా సమానులగు మరియొకరిని యెత్తిచూపుట సహజమైయున్నది. కాని ఆధ్యాత్మిక వికాసమును, కవితాగాన శిల్పముతో అత్యద్భుతముగా లాలిత్యముగా చిత్రించుటలో మన త్యాగరాజునకు తుల్యులుగా మరియొకరిని నిరూపించుట, అశక్యమేయని తోచెడిని. నక్కని తెల్గునుడికారముతో గేయరచనలొనర్చిన శ్రీ క్షేత్రయ్యవంటి వాగ్గేయకారకు లెందరో గలరు గాని, శ్రీ త్యాగరాజునివలె స్వతంత్రత గల్గి క్రొత్తరాగములతో, సంగీతశాస్త్రమును విస్తృతిమొనర్చి అనులచేయగలిగినవారు లేరు. పాశ్చాత్య సంగీత కళావేత్తలలో నగ్రగణ్యు డనుపించుకొన్న బీథోవన్ (Bidoven) మహాశయుడుగూడా, సంగీత పరిశ్రమ యందే ప్రత్యేకతగల్గియుండెనే గాని, భావపుష్టి యొక్క ఆవశ్యకతను గుర్తించినవాడు గాడు. కావుననే శ్రీ త్యాగరాజస్వామి మన దేశమందు సార్వజనీనముగా అందరి హృదయములలో, ఒక అవతారమూర్తిగా, ఆచార్యుడుగా ఉపాసింపబడుచున్నారు.

(2) సంగీతశాస్త్రంలో మన త్యాగరాజు, పూర్వసంప్రదాయమును గౌరవించుచు ఆధారములలోనే నూత్నపద్ధతులను అనురాతిమధురముగా సృష్టించ గల్గిన మహనీయుడు. సుప్రసిద్ధములైన రాగములలో ఆతనియాహా కందని సంచారములే లేవు. ఏయొక్క రాగము ఎంత విస్తృతిని పొందగల్గునో అవకాశములు వీరిబుద్ధికి మిగిలిలేదు. కడమవాగ్గేయకారకులు, వీరి సంచారములనే క్రొత్తమాటలవాడుకొనినచో గాని, ఇంతకుమించి వారెట్టి స్వాతంత్ర్యమును చూపుటకు అవకాశమే లేకపోయినది.

త్యాగరాజు సృష్టించిన క్రొత్తరాగములలో గల రహస్యములు, శ్రుతి, జాతి, మూర్ఛనలు బాగుగా గుర్తెరింగినవారికే తెలియును. అందు కొక నిదర్శనమును చూపుచున్నాను:— త్యాగయ్య సృష్టించిన "జగన్మోహిని" యను రాగమందు, వారి కీర్తనపట్టి చూడగా గాంధారము జీవమైయున్నది. దీనిలో తుల్యస్వరములు గల గౌళయందు ఋషభము జీవస్వరమై యున్నది. ఈ రెంటియందును కొద్ది స్వరములలో వ్యత్యాసములున్నను, జీవస్వరములైన గాంధార ఋషభములయొక్క తారతమ్యము తెలుసుకొని పాడినచో రెండురాగములు ఒక్కటిగానే తోచును. కావున యీ వివరము సూక్ష్మదృష్టిగలవారే గ్రహింతురు. మరియు, సంగీత సంప్రదాయమందు గాయకుని మనోధర్మము, స్వతంత్రత-రాగాలాపనాదులతో కూడిన పల్లవి విన్యాసములందే కనబడుచుండును. పల్లవి యను శబ్దమందే, పద, లయ, విన్యాసముగలదని యర్థము స్ఫురించుచున్నది. అట్టిసంపదను మన త్యాగరాజు, తన కీర్తనలయందే అనేకములైన సంగతుల మూలకముగా చిత్రించినాడు. ఈరకపు ఆశయము, వీరికంటె ముందుగా నెవ్వరును తమ కీర్తనలందు చూపినవారు లేరు. వీరి తర్వాతివారందరు మాత్రము, శ్రీ త్యాగరాజు చూపిన మార్గమునే ఇతర కీర్తనలయందును అనుకరించుచున్నారు.

(3) శ్రీ త్యాగరాజు తన కీర్తనలయందు సంగతుల మూలముగా కేవలరాగభావములను ప్రదర్శించుటయేగాక, విశేషించి, అందలి సాహిత్యభావముల సొంపునుగూడ జోడించి అపరూపమగు అందమును కూర్చెడు.

సంగీతకళచే గాయకుడు తన హృదయంగమమగు ఆ యా రాగములను పూర్తిగ శ్రోతలకు వెల్లడించగల్గును. అతిశిరములైన వ్యావహారిక సంకేతములను రాగభావములతో వెలువర్చుట సాధ్యము గానిదైయున్నది.

మన త్యాగరాజ గానవాహినిలో ఎంతటి అసాధ్యములైన భావములైనను, అతిసులువుగా లలితముగా, శ్రోతలకు గ్రహించుట కవకాశము గల్గియుండును. ఆయారాగములందు స్వాభావికముగా ఉత్పత్తి రసభావమేగాక, వీరి కీర్తనా సాహిత్యభావములకు అనుకూలముగా నీతడు రాగమును, గమకము, లయ మొదలగు విశేషములతో మార్చును సులువుగా సూచించగలడు. చూడుడు, "ఎందు దాగినాడో" యను కీర్తనములో, గంభీరగుణములుగల తోడిరాగముచేతనే, తనచింతను నిరాశాభావమును చక్కగా వెల్లడింపజేసినారు. మరియు, నిండిన యుత్సాహమును ప్రధానముగా సూచించునట్టి ధన్యాసి రాగభావముచే, "శ్యామసుందరాంగ" యను కీర్తనలో చింతతో గూడిన మనోశక్యయము, ధీమాగా ప్రదర్శించి తన ప్రత్యేకతను చూపుకొన్నారు. మరియు జావళీలలోను, పదములలోను తరుచుగా "శహన" రాగం విప్రలంభ శృంగారరసమును ప్రధానముగా సూచించును. ఆరాగములో "గిరిపై నెలకొన్న" యనెడి కీర్తన మందు మన త్యాగరాజు, భగవంతుని దివ్యదర్శనముచే తనకు గలిగిన ఉత్తేజితమైన ఆత్మవికాసమును చాలా గంభీరముగా ఆకీర్తన యొక్క నడకచే. ఉదాత్తముగా సూచించి, ఆరాగమున కొక నూతన వికాసమును కలిగించినారు. ఆకీర్తనయందలి దృశ్యము కండ్లకు గట్టునంతటి గాంభీర్యముగా గోచరించును. అదిగాక వీరి కీర్తనలు సాహిత్యము ఆ యా రాగముల కనుకూలమైన భావములతో రచింపబడినవి అనేకములు గలవు. కాని కొన్నింటియందు విలక్షణమగు ప్రయోగ, అలంకార వైచిత్రి బహుసొగసుగా పోషింపబడినది. ఒక విషయమును సూటిగా కొన్ని మాటలతో బోధించుటకు సూర్య, ప్రత్యేక స్వత్త్వముగల కవులు, దానినే వ్యతిరేక ముఖముగా సూచించుట ఆచారము. అట్లే శ్రీ త్యాగరాజు, అనంతాతిశయమును సూచించు బిల్హరిలో "ఇంతకన్నానందమేమి" మొదలగు కీర్తనలందు స్వాభావికముగా వర్ణించి, అదే రాగములో, "తొలి జన్మమున జేయు దుడుకు" యను కీర్తనములోగల గతిని బట్టి వ్యతిరేకముఖమున తన మనోభావము వెల్లడించుట నిరుపమానముగా నున్నది.

(4) పై రీతిగా కేవలరసభావములందలి వైచిత్రియేగాక, వ్యావహారిక భావములను నైతము సంగీత స్వర ప్రయోగములవలన సూచించుటయు గలదు చూడుడు — "తెరతీయగరాదా" యను కీర్తనము "నాలోని" యని తన యంతరంగ స్థాయిత్వమును చెప్పుటలో మంద్రస్థాయి విన్యాసమున్నూ, ఏడుకొండల తిరుపతి వెంకటరమణుని సంబోధించుటలో సప్తస్వరములకు మీద దగు తారస్థాయి మధ్యమ స్వరములను ప్రయోగించుటయున్నూ, ఆనను-వారికిని గల తారతమ్యము చక్కగా వెల్లడించుచున్నది. మరియు, "మేరు సమాన" యను కీర్తనలో "ఒయ్యారపు నడకయు, అలకలతీరు" మొదలగు దివ్యసుందర దృశ్యములను, ఆ భావముల కనుగుణ స్వరప్రయోగములచే చక్కగా సూచించినారు. అదియుగాక రసాళి రాగంలో "అపరాధముల" యను కీర్తనమందు, తన మనోవ్యథను సూచించుట కనువుగా, వివాది స్వరములనే ప్రయోగించుచూ, మరల సంగీతమునొక్క మాధుర్యమునకు ఎంతటి లోపమును రానీయక, కరుణారసము జెల్లిరియున్నట్లు ప్రారంభించుట గమనించదగియున్నది. ఇంతకంటెను విశేషించి, "మరియాద గాదయా" యను భైరవరాగకీర్తనము పాడునపుడు చరణమందలి మొదటి పాదంలో రాగస్వరూపము ఏకోభేదించినట్లు వినువారలకు తట్టక పోదు. ఈ వ్యత్యాసము పూర్వసంప్రదాయమును బట్టి, గ్రహ, శ్రుతి భేదములు చేయుట ఆచారమే గావున మన త్యాగయ్య, దాని ననుసరించుచూ, అందలి సాహిత్యములో గల, "తనవారు – అన్యులనే తారతమ్యము" లనెడి యర్థమును గూడ సూచించుటకును, ఆ కీర్తనకు స్వభావరాగమైన భైరవిని ములలో, అన్యరాగమైన యమునా కల్యాణి యొక్క ఛాయను చక్కగా ప్రదర్శించి, యీ రాగభావము చేతనే, తనవారు-అన్యులు యనెడి యర్థమును విస్పష్టముగా బోధించినారు. ఇట్టివెన్నియో సంగీతసాహిత్యభావమేళనము గల కీర్తనలు శ్రీ త్యాగరాజుని అపమాన ప్రతిభకు నిదర్శనములు గలవు.

(5) శ్రీ త్యాగరాజు తన సాహిత్యమందు అనుకూలములైనరాగ భావములతో, చారిత్రకములు – రాజకీయములు – సాంఘికములు మొదలగు నేక విషయములను, సంగీత మర్యాదతో వెల్లడించియున్నారు. పద్యాదయులను నాదము కేవల రసపుష్టితో భావసౌందర్యమునే గల్గించును. అట్టి యెడ అనేకములైన వ్యావహారిక సంఘటనలను గూడ సంగీతముచే సాధించి, బోధించుట కీతనికి గల ప్రత్యేకతను వేనోళ్ల చాటుచున్నది. అందు ఉదాహరణగా ఒకటి రెండు విషయములను చూపుచున్నాను. చారుకేసిరాగంలో "ఆడమోడిగలదే" యను కీర్తనము గలదు. అందు శ్రీరాముని తో ఏదో ముచ్చటలాడవలెనని యావేగము. అంతలో అతడు మనతో మాట్లాడునా? యని నిరాశయు సూచించుచూ, "ఓ రామా! చిరకాలము నీ పాదదాస్యము మొనర్చుచున్న నాతో మాటలాడుటకు మోడి - యనగా బింకము చూపెదవేమి?" యని యడిగి, అంతలో మరల వెనుదిరిగి, ఓహో! నీవు బింకమును చూపుటలో అర్థమున్నది. ఆనాడు హనుమంతు నంతటివాడే నీతో మాట్లాడవలెనని మొక్కగా, నీవు ఇతరుల సహాయమునకోరే స్థితియందున్న వాడయ్యును, స్వయముగా మాట్లాడక నీ తమ్ముని బంపి వానిసంగతి కనుగొనమన్నావు. ఇట్టి బింకముగల నీవు నాతో మాట్లాడుదువా? యను వర్ణనా చమత్కృతిగా నెల్లరకు తెలియుచునే యున్నది. విశేషించి ఇందొక అత్యద్భుతమగు చారిత్రకాంశము వెల్లడియగుచున్నది. రాముడు అయోధ్యావాసియగుటచే ఉత్తరదేశము గ్రహింపనగును. కిష్కింధ దాక్షిణాత్యమున ప్రసిద్ధమైనది. ఈ రెంటికిని అనాదినుండియు పరస్పర సంబంధ మంతగా లేకుండెను. శ్రీ రామావతారమున, అరణ్యవాసమనెడి మిషతో ఆర్య సంస్కృతిని పరిపూర్ణలక్షణములతో, దక్షిణాపథమందు ప్రతిష్ఠింపజేయుచూ, యీ రెంటికిని పరస్పర సామరస్యమును, కలయికను కల్గించుట దేశచరిత్రయందొక మహోన్నతమైన యాదర్శ సంఘటనము. ఈ యపూర్వ సంఘటనమును మన త్యాగరాజు యీ కీర్తనమందు, సాహిత్యభాగముచే చరిత్రను సూచించుటయేగాక, ఇదలి మేళగతులగల్లనూ చక్కగా తెలియుచున్నది. ఈ కీర్తనారాగమగు చారుకేశియందు మొదటి నాలుగు స్వరములు శంకరాభరణమునూ, తరువాతినాల్గు స్వరములను తోడినిన్నీ అనుకరించునవై యుండును. ఈ రెండు రాగములలో అనాదినుండియు శంకరాభరణము దక్షిణదేశ ప్రసిద్ధమునియు, తోడి పురందరదాసులకు పూర్వము ఉత్తరదేశ ప్రసిద్ధమనియు నిర్ణయింపగలరు. అందుకు నిదర్శనముగా, "స్వరమేళకళానిధి" మొదలగు పురాతన దాక్షిణాత్య గ్రంథముల ప్రసిద్ధ మేళములలో యీ తోడి పేరు లేదు. వెంకటమఖి దీని ఔత్తరాహమునియే వాడియున్నాడు. కావున మన త్యాగరాజు ఈ రెండురాగములను పై చారుకేసియందు ఉత్తరదక్షిణ దేశములయొక్క సమ్మేళనమును ఈరూపమున చూపుటచే, జాతీయైక్యతాదర్శమును బాగుగా వెల్లడించినారు. దీనికి తార్కాణంగా హనుమంతుని గూర్చి ప్రయోగించినవాక్యము క్రిందిస్వరములలోనూ, లక్ష్మణునికి సంబంధించిన వాక్యము పై స్వరములలోనూ ఉండుటయు, పై యభిప్రాయమునే బుజువు చేయుచున్నది. ఇదియుగాక రసభావమునుబట్టి గూడ, శంకరాభరణ మందలి స్వరములు ఆశాసూచకములుగానూ, తోడియందలి స్వరములు నిరాశాసూచకములుగాను ప్రయోగించుట సమంజసమైయున్నది. ఈ రెండురాగముల మేళనములో రెంటికిని భిన్నమైన ప్రత్యేకవ్యక్తిత్వము కల్పించుటకై, పల్లవి ఎత్తుగడలో ఉత్తరాంగమందలి మొదటి స్వరములు, పూర్వాంగమందలి చివరిస్వరములను కలిపిపట్టి, చారుకేశియొక్క స్వరూపమును తీర్చిదిద్దినాడు.

(6) ఇట్లు సంగీతకళకు సర్వాంగసుందరముగు పుష్టిని చేకూర్చి మహోపకారమొనర్చినాడు. శ్రీ రామనామ రుచిని నాదసుధారసముతో జతచేసి తక్కిన రత్నాకరాదులచే సకల మానవకోటిని తరింపచేయుటకు అవతరించిన మహాపురుషుడు. అట్టి యవతారమూర్తియొక్క మాహాత్మ్యము నుపాసించుటకై ఏర్పాటైన ఈ శతవార్షికోత్సవము ప్రారంభింప ... కొనుచున్నాను.

అధ్యక్షోపన్యాసము

గోవిందరాజాచారిగారు అధ్యక్షత ... నుండి ఇలా ప్రసంగించారు:

ఈ శతవార్షికోత్సవానికి అధ్యక్షత వహించగలిగిన ... ఏదీ ... గోచరించుటలేదు. ... దక్షిణభారతదేశంలో అవతరించిన మహాపురుషులలో ఒకరికి ... భక్తితో సమర్పించుకోగల ...

(6 వ పేజీ చూడుడు)

ప్రకటన

రిక్రూటింగు రెజిమెంటు సంఘము, ఈ క్రింద కనపరచిన స్థలములలో ఆ యా తేదీలలో ముసాఫరు బంగళాలవద్ద, ఆర్. ఐ. ఏ. ఆర్. సి. ((దక్షిణ) పొల్లాచి రెజిమెంటుకు మనుష్యులను తీసికొందురు.

గ్రామము	స్థలము	తేది జనవరినెల సం॥ 47
మచిలీపట్టణము	డిటో	15–16 ,,
గుంటూరు	డిటో	17–18 ,,
నంద్యాల	డిటో	20–21 ,,
కడప	డిటో	22–23 ,,

పటాలమునందు చేరకోరువారు పై సదరు గారించిన మేరకు ఆ యా తేదీలలో, ఆ యా స్థలములయందు, ఆఫీసరును చూడవలెను.

GHARBINAL (Regd.)

Best Uterine Tonic

గర్భినాల్

(రిజిష్టర్డు)

ఇది స్త్రీలగర్భాశయములకు గొప్ప వైద్యులచే నిర్ణయింపబడిన అమోఘమగు బలవర్ధకౌషధము. గర్భాశయవ్యాధులచే పీడింపబడు స్త్రీలకు మహాప్రసాదము. గొప్ప బలకారకౌషధము. ఒకసారి వాడినచో తెలియగలదు.

నేడే ఒక సీసా కొనుడు. కెమిష్టులందరివద్దను దొరకును. లేనిచో క్రిందివారికి వ్రాయుడు:

THE VIJAYA PHARMACY,

TRICHUR.

స్థాపితము: 1932

ఫిలిం ఆర్టిస్టులు కావలెను

మద్రాసులో తయారుకాబడు తెలుగు చిత్రములలో నటించుటకు విద్యావంతులైన స్త్రీలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్వానుభవమున్నచో తెలియజేయుడు, నృత్య సంగీత, తదితర యోగ్యతలనుగూడ వివరముగా తెలుపగోరుచున్నాము. ప్రతి దరఖాస్తుతోడను ఫోటో తప్పక పంపించవలెను.

సారధి ఫిలిమ్సు లిమిటెడ్,

మద్రాసు 17.



పో. బా. 794 బొంబాయి. 1

సోల్ ఏజంట్లు: ...నూరు. తిరువాన్కూరు సంస్థానములతో సహా మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు:

ఎస్. ఐ. ఏజెన్సీస్,

158-బి, బ్రాడ్వే, మద్రాసు.

RR-66

కుష్టు ★ బొల్లి

గ్యారంటీ చికిత్స

తూర్పు ఆఫ్రికా
దక్షిణాఫ్రికా
ఇండియా
సిలోన్
బర్మా
...యాం
మలయా
సింగపూర్
ఫిజీ
మొదలగు దేశములలో ప్రఖ్యాతిగాంచి వాడబడుచున్నవి మా ఔషధరాజములే!!!

కేటలాగు ఉచితము!

రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్)

H. O. గోపాలపురం

(వయా) తణుకు, తూ. గోదావరిజిల్లా

బ్రాంచి ఆఫీసులు:—

బెజవాడ ● వాల్తేరు ● కటక్ ● సికింద్రాబాద్ ● అత్తిలి

గాంధీనగరం. RS పోస్టు ఎస్ప్లనేడు 3560, కింగ్స్ వే

Rings



రసజ్ఞులకు
పెండ్లి, డ్రెస్ వుంగరములు
క్యాటలాగుకు వ్రాయుడు:
P. ORR & SONS, LTD.
MADRAS

భీమవరంలో
భూతవైద్య చికిత్స
జగత్ప్రఖ్యాతి గాంచిన
ప్రొఫెసర్ ఎం. ఎ. మజీద్‌ఖాన్
వారిచే భీమవరంలో బండ్లగేటు దగ్గర మాడుగోడ్ల మేడలో చెప్పినచోట శ్రీ గన్నాబత్తుల సూర్యనారాయణ గారి మేడపైన నెం 6 రు గదిలో ప్రతి మంగళవారం, శుక్రవారం భూతవైద్య చికిత్స చేయబడును. సమస్త గ్రహ భూతరోగములకు, శత్రుప్రయోగముల నివారణకు రక్ష, తాయెత్తు, దానదక్షిణలు యివ్వబడును.
గ్రహబాధ ఆసుపత్రి,
పోలీసుస్టేషను ఎదుట, నిడదవోలు.

త్యాగరాజు శతవార్షికోత్సవాలు

(5 వ పేజి తరువాయి)

కాశీ ఇన్వటంలో గౌతమీ విద్యాపీఠం వారు ఆయోజించి చూపిన మన్ననకు నే నెంతో కృతజ్ఞుడనో వేరే చెప్పనక్కర్లేదు.

త్యాగరాజు పరమ భక్తుడై, ఐహిక సుఖాలను త్యజించి రామబ్రహ్మోపాసన చేసి నిత్యజీవితంలో భగవత్ స్వరూపాన్ని సందర్శించిన జ్ఞాని అనీ, కవిశ్రేష్ఠుడనీ, తెలుగు సాహిత్యంలో పాండిత్యప్రకర్షకు అతి ప్రతిభాశాలి అనీ, పురాణ వాఙ్మయముల సంప్రదాయముల వేదాంత పరమార్థాలను గ్రహించిన తత్వవేత్త అనీ, వీటి అన్నిటికంటె ముఖ్యంగా గత నూరు సంవత్సరాలనుంచీ దక్షిణదేశంలో ప్రతి సంగీత సభలోను మారుమోగే కృతికర్తలను రచించిన సంగీతబ్రహ్మ అనీ, ఆ విషయాలలో పండితులైనవారు, సమర్థులు చేయటానికి అర్హులైనవారు అనేకులు వేనోళ్ళ కీర్తించారు.

ఈవిధంగా సమర్పించిన ప్రశంసలను, ఉపన్యాసములను ఆసక్తితో వింటూ గమనిస్తూనే ఉన్నాను. నాకన్న అన్ని విధాలా మిన్నలైన వ్యక్తులు చెప్పిన ఆ విషయాలనే తిరిగి చర్వితచర్వణంగా నే నిప్పుడు చెప్పటవల్ల ఏలాటి ప్రయోజనమూ ఉంటుందని నేను అనుకోను.

నా దృష్టిలో త్యాగరాజు ముఖ్యంగా దాక్షిణాత్యులలో, అటు ఆంధ్రులను, ఇటు తమిళులను పరిజ్ఞానపాశాలతో బంధించి, సన్నిహితులుగా చేసిన మహాపురుషుడుగా గోచరిస్తాడు. త్యాగరాజు జన్మించింది అచ్చమైన తెలుగు వంశంలో; కాని పుట్టింది, పెరిగింది, పరమపదం పొందింది, తమిళదేశంలో. సంస్కృతంలో వ్రాసిన ఏకొద్దో తప్ప కీర్తనలన్నీ తెలుగులోనే ఉన్నప్పటికీ, నూరేండ్లుగ దక్షిణ దేశమంతటా ఆంధ్ర, తమిళ, కన్నడ, మళయాళ విభేదం లేకుండా, ఆబాలగోపాలమూ వాటిని పాడి విని ఆనందిస్తున్నారు.

ఈమధ్య మద్రాసులోనూ, దక్షిణదేశంలోనూ అగ్నిహోత్రంలాగ మండి ఇప్పుడిప్పుడే కాస్త చల్లారిన వివాదంలోకి దిగటానికిగాని, మళ్ళీ దాన్ని రెచ్చగొట్టటానికి కాని, నేనిప్పుడు సంకల్పించుకోలేదు. సంగీతానికి కావల్సింది కేవలం రాగం ఒక్కటేనా; కీర్తనలో భావానికి ప్రాముఖ్యత లేదా; సంపూర్ణ ఆనంద అనుభవము, ఒక ఉన్నతభావాన్ని ఒప్పిన మాటలలో అనువైన రాగంతో పాడినప్పుడు కలుగుతుందా లేదా, మొదలైన విషయాలను నేనిప్పుడు చర్చించదలచుకోలేదు. కాని, ఒక్క విషయం మాత్రం ఈ సందర్భంలో చెప్పదలచాను. శ్రోతలు తమకు అర్థమయ్యే భాషలో పాటలు ఉండాలనుకోటం సమంజసమూ నిర్వివాదమూ అయిన విషయం. అయినప్పటికీ, కొందరు పడి అవివేకంగా, దక్షిణదేశంలో సమస్త ప్రాంతీయులనూ ఇన్నాళ్ళుగా కలిపి ఉంచిన "వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి" అనదగు పరిజ్ఞానపాశాలను తెగతెంపులు చేయవద్దని ఈ సందర్భంలో మనవి చేస్తాను. సంగీతసభలలో తెలుగు పాటలు పాడకూడదనీ, ఒకవేళ పాడినా మితంగా పాడాలనీ, ఇటీవల బయలుదేరిన ఆందోళనలో తమిళులు అనేకులు, పెద్దవారు దురూహలు ఈమధ్య కలిగినా వంకో చింతక, ప్రతిఘటించదలచి ప్రకటిస్తున్నారు.

ఆంధ్రులమైన మనం, మన తమిళసోదరులకు, "మీ పాటలు స్వభాషలో ఉండాలనే అద్భుతాన్ని మేము ఆమోదిస్తున్నాము"—అని చెప్పవేలాము. ఈనాడు తమిళదేశంలో ఉంటున్న ఉత్సాహము వల్ల త్వరలో తప్పకుండా గొప్పకీర్తనలు బయలుదేరగలవని నిస్సంశయంగా చెప్పవచ్చు. కాని త్యాగరాజాది మహావాగ్గేయకారులు ప్రసాదించిన ఈ కర్ణాటక సంగీతప్రజ్వల సంపద, తెలుగుభాషలో ఉన్నప్పటికీ, ఇది దక్షిణభారతదేశాని కంతటికీ చెందినదేనని కూడా చెప్పగలాం. కర్ణాటక సంగీతాన్ని ఇప్పటివరకూ ఉన్నతస్థానంలో ఉంచి పోషించగలిగినది అధికంగా తమిళులే. ఇందుకు ఈ కళారాధకులందరూ వారికి కృతజ్ఞతావందనను లర్పించక తప్పదు. ఇది నిజంగా వారు గర్వపడతగిన విషయం. మాధుర్య భావోత్కృష్టతవల్ల, శాశ్వతమై సార్వజనికమైన కీర్తనలను భాషావిభక్తి లేకుండా, ఆంధ్రులు, తమిళులు విని ఆనందించగలకాలము త్వరలోనే చేకూరటానికి సంగీతప్రియులందరూ కృషి చేయటం విధ్యుక్తధర్మం.

మన దేశపు యథార్థచరిత్రను రచించేనాడు, దేశాభ్యుదయానికి కవిత్వ సంగీతాది లలితకళల అభివృద్ధి, మహోన్నతికీ, ప్రాపంచిక సౌభాగ్యానికి, ఏ ఏ సంఘం ఎంతవరకు పాటుపడినదనే ప్రశ్న వచ్చి తీరుతుంది. రావాలి కూడాను. చరిత్ర అంటే రాజుల చావుబ్రతుకులు, రాజ్యాలకోసం జరిగే యుద్ధాలు అని ఒకానొకప్పుడు చరిత్రకారులు భావించేవాళ్లు. ఇప్పుడా రోజులు పోయినాయి. సాంఘిక జీవితాన్ని నిరూపించి సమగ్రమైన సంఘటనలూ, సూత్రములూ, యథార్థ దృష్టితో పరిశీలించి వర్ణించేదే నిజమైన చరిత్ర అని ఇప్పటి ఇతిహాసకులు తెలిసికోగలిగారు. ఇప్పుడు ఆంధ్రుల చరిత్రను కొంచం పరిశీలింతాం. అయితే, ఆంధ్రులజాతి లక్షణాలకు హేతుభూతమైన రాజులు, కవులు, గాయకులు, పండితులు, కళోపాసకులు, మొదలైనవారిని గురించి నేనిప్పుడు ఏకరువు పెట్టదలచుకోలేదు. కేవలం ఆంధ్రదేశంలోనే కాక యావద్భారతదేశంలోనూ, సాంఘిక జీవితానికి ఏదోవిధంగా మార్గదర్శకులైన కొందరు మహాపురుషులను గురించి మాత్రమే ప్రస్తుతం చెప్పదలచాను. మన చరిత్రను ఈ దృష్టితో పరిశీలించినట్లయితే కొందరు వ్యక్తులు కళ్ళకు కట్టినట్లు కన్పిస్తారు. వారిలో కొందర్ని పేర్కొంటాను.

వారిలో మొదట పేర్కొనవలసినవాడు మహాయాన బౌద్ధమతాచార్యులలో అగ్రగణ్యుడు నాగార్జునుడు. అతడు మతబోధకుడేకాక గొప్ప శిల్పి: తత్వవేత్త కూడాను. అమరావతీ శిల్పచాతుర్యము ప్రపంచాన్నంతా ఆకర్షించింది. ఇలాంటి శిల్ప సాంప్రదాయము ఉపేక్షవల్ల నానాటికి క్షీణించటం ఎంతో విచారించదగిన విషయం. ఈ సందర్భంలో ప్రఖ్యాత ఇతిహాసకులు కొందరు కృషి చేస్తున్నప్పటికీ, దీని పునరుద్ధరణకు మనమందరమూ పూనుకోటం తప్పనిసరి అని భావించవలసి వున్నది.

తర్వాత పేర్కొనవలసినవారు అజంతా చిత్రనిర్మాతలు, వారెవ్వరో మన కిప్పుడు తెలియదు. కాని, వారి నామరూపాలు ఆ చిత్తరువులందే చిరస్థాయిగ ఉండి మనలను ప్రేరేపిస్తున్నవి. ఇక్కడకూడ శతాబ్దాలనుండి అదృశ్యమై పోతున్న ఉత్కృష్ట సాంప్రదాయాలను పునర్జీవంగా చేసి భావిజాతికి కళలో ప్రతిబింబింపచేయవలసి యున్నది.

పూర్వకాలంలో వంగదేశీయులు, ఆంధ్రులు, తమిళులు, ఇల్లుపట్టుకు కూర్చునేవారుకారు. వారు దూరదేశాలతో, అందులో ముఖ్యంగా ప్రాచ్యదేశాలతో విరివిగా వర్తకంచేసేవారు. భారతీయ నాగరికతను జ్యోతివలె ఖండాంతరాలకు తీసుకునిపోయి వలసరాజ్యాలు స్థాపించారు. ఈవిషయంలో ఆంధ్రులు, తమిళులకు, వంగదేశీయులకు ఎంతమాత్రమూ తీసిపోలేదు. ఇది మనం గర్వించదగిన విషయం.

తర్వాత చెప్పుకోతగినవాడు విజయనగర రాజా కృష్ణదేవరాయలు, యావత్ ఆంధ్రదేశమునే కాక చాలవరకు తమిళ, కర్ణాటక దేశాలను కూడ పరిపాలించాడు. ఆయన పరిపాలనలో దక్షిణదేశములో సిద్ధించిన రాజకీయ ఐక్యత బ్రిటిష్ వారి ఆగమనమునకు ముందు ఎప్పుడూ సిద్ధించలేదు.

కృష్ణరాయలు ఆంధ్రకర్ణాటక సారస్వతానికి దోహదమిచ్చి పోషించాడు. తెలుగులో 'ఆముక్తమాల్యద' అనే ఉత్తమ ప్రబంధాన్ని రచించాడు. అటు సింహాచలం మొదలు ఇటు శ్రీరంగంవరకూ ఆయన దాక్షిణ్యం విస్తరించింది. రాయల నాటి ఆస్థానవైభవము, నాగరికతా ఔన్నత్యములను పరదేశ చరిత్రకారులు గొప్పగా వర్ణించారు. ఆనాటి శిల్పసౌందర్యాన్ని హంపీశిథిలాలే కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తున్నాయి. విజయనగరాధీశుల కాలములో ఆంధ్రులనేకులు తమిళదేశానికి వలసవెళ్ళి అక్కడ నివాసములు ఏర్పరచుకున్నారు. అక్కడికి వెళ్లినవాళ్ళు ఆ ప్రాంతపు పరిస్థితులకు అనువుగా జీవయాత్ర సాగించి కష్టజీవులైన కర్షకులుగనూ, సమర్థులైన వర్తకులుగను రాష్ట్ర సంపదకు తోడ్పడ్డారు. వైష్ణవమతాచార్యులైన వల్లభాచార్యులు, షాజహాన్ కుమారుడు దారాశికో కాలంలో మొగలాయి ఆస్థాన కవి జగన్నాథ పండితరాయలు, కాళిదాస పంచకావ్య వ్యాఖ్యాత మల్లినాథసూరి, మువ్వ గోపాలపదములను రచించిన క్షేత్రయ్య మొదలైనవారు ఆంధ్రులే ఉన్నారు. కాలానుక్రమంగా వీరిని నేను పేర్కొనటంలేదు. ఆతర్వాత వారందరికంటె మిన్న, మన మనోబింబములో ప్రత్యక్షంగా వున్నవాడు. యతీంద్రుడు, పవిత్రశ్రేష్ఠుడు, వాగ్గేయకారకుడు, పరమభక్తుడు అయిన త్యాగరాజుకూడ ఈ శ్రేణిలోనివాడే.

పితృదేవతలను పూజించటం చాలా మతాలలో, అందులో ముఖ్యంగా హిందూమతంలో ఆచరణీయంగా వస్తున్నది. ధనికుల్లోనూ, పేదల్లోనూ, కనీసం ఏడాదికి ఒకసారి అయినా పితృదేవతల పూజచేయని హిందువుడు అరుదు. వ్యక్తులు, పితృపితామహులను ధ్యానించినట్లే, సంఘంకూడా సంఘ ఔన్నత్యానికి కారణభూతులైన మహాపురుషులను తరచుగ స్మరించుకొనటం సమంజసమైన విషయం. ఈనాడు ఈ ఉత్సవం మనం జరుపుకుంటున్నందుకు కారణం ఇదే. ఇలాంటి ఉత్సవాలను జాతిగాని, దేశంగాని, నెరవేర్చవలసిన పుత్ర ధర్మకృత్యాలుగా నేను భావిస్తాను.

కాని ఈ ఉత్సవాలతో మన ఉత్సాహం చల్లారకూడదు. మహాపురుషులు మనకు చేసిన మహోపకారాన్ని స్మరించి మన దేశ పూర్వచరిత్రను ఆవిష్కరించి జ్ఞప్తికి తెచ్చుకోవటం భావ్యమైనప్పటికీ, ఇలాంటి అవకాశాలను మన సంఘ భవిష్యత్ నిర్మాణానికి ఉపయోగించుకునేట్లుకూడా మనం ప్రయత్నించాలి. వ్యక్తికైనా, జాతికైనా, తన పూర్వచరిత్ర, అందులో మహోజ్వలమైన దైవకృపలు, స్మరించుకోటం చాలా మంచిదే. కాని, పూర్వస్మృతి ఎప్పుడూ భావిస్థితికి బలిసాగకుండేటట్లే మనం వ్యవహరించాలి.

కాబట్టి ఈనాడు ఆంధ్రదేశంలో సంగీతవిద్య ఏవిధంగా ఉన్నదీ, ఏ స్థానాన్ని ఆక్రమించింది, మన సోదర దాక్షిణాత్య వర్గాలతో పోల్చుకుని పరిశీలింతాము. ఈ మధ్య తమిళజిల్లాలలో సంగీతంలోనూ, భరతనాట్యంలోనూ నవ్యచైతన్యం కలిగింది. మన తెనుగుజిల్లాలలో ఇలాంటి చైతన్యంగాని అంతమాత్రపు అలజడిగాని కలిగినట్లు నాకు తోచదు. తమిళదేశంలో ప్రథమశ్రేణికి చెందిన గాయకు లెందరో ఉన్నారు. ఉత్తమతరగతికి చెందినవారు, మన రాష్ట్రంలో నేకాక తమిళజిల్లాలలో కూడ ప్రజాదరణ పొందుతున్న సంగీత విద్వాంసులు మన తెలుగుదేశంలో కొందరున్నారని నే నెరుగకపోలేదు. కాని తమిళులతో పోల్చి చూచినట్లయితే వారు చాలా కొద్ది సంఖ్యాకులేనని చెప్పక తప్పదు. మన ఆంధ్రదేశంలో యెక్కడా కనబడని సంగీతాభిలాష తమిళదేశంలో అధికంగా కనబడుతుంది. ఈ నామాటలు ఇక్కడ వున్నవారిలో కొందరికి రుచించకపోవచ్చును. దీనిమీద వివాదం కూడా బయలుదేరుతుందేమో నేను చెప్పలేను. కాని ఆంధ్రుడనై, ఆంధ్రులతో మాట్లాడుతున్నాను కాబట్టి నేను వాస్తవమనుకున్న విషయాలను మనవి చేయటం నావిధి అని భావిస్తున్నాను. మనవాళ్లను చిన్నచూపుతో చూడటం నా కిష్టములేదు. మనకు ప్రతికూలంగా వుండే వ్యత్యాసాలను పోల్చి చూపాలని నా అభిప్రాయంకాదు. కాని ఈ వార్షికోత్సవమువల్ల ఏమైనా ప్రయోజనమున్నదీ అంటే అది మన భవిష్యత్ నిర్మాణమే అని నే ననుకుంటున్నాను. అందుకోసమే మనం యథార్థవిషయాలను ప్రస్ఫుటంగా గుర్తు ఎరిగి, వాటిని ఎదుర్కొనవలెనే కాని, మన విషయమంతా ఎంతో బాగున్నదనుకుంటూ తృప్తిపడి కళ్లు మూసుకుని కూర్చోరాదు. కాబట్టి ఇక్కడే ఇప్పుడే మన భవితవ్యంకోసం కార్యక్రమం నిర్ణయించుకుని మన పరమావధిని స్పష్టీకరించి, ఆ కార్యాలంలోనే మన ఇరుగుపొరుగు వారిని అతిశయించేట్లు ప్రయత్నించేతాం. శ్రీ సొంటి వెంకటరమణయ్యవంటి గురువులను, శ్రీ త్యాగరాజువంటి శిష్యులను ఉత్పాదించిన మనజాతిని, సంగీతరంగంలో కూడ అగ్రస్థాన మాక్రమించుకునేటట్లు ఆశింతాను. ఈ ఉత్సవసందర్భంలో జరిగే చర్చలద్వారా, ఏవిధంగా మనవారిలో సంగీతమంటే అభిరుచి పెంపొందించగలమో, ఉత్తమ సంగీతంలోని రసాస్వాదనము సర్వత్రా వృద్ధిచేయగలమో, నిర్ణయించెదరని నమ్ముచున్నాను.

ఇక నేను ముగించేముందు రెండు మాటలు చెప్పవలసియున్నది. ఇతరులతో నిమిత్తంలేక నాకు మేమే అనుకునే ఏకాంతభావము నాటిలో మొదటిది; నిర్మూలనుకుంగా సంతృప్తిపడటం రెండవది. పరిజ్ఞానవిషయాలలో ఏకాంతత చాలా ప్రమాదమైనది. ఈనాడు రాజకీయరంగములో కూడ ఇలాంటి ఏకాంతత అంతరించాలనే భావం ప్రపంచంలో అధికంగా కన్పిస్తున్నది. అలాంటి సందర్భంలో పరిజ్ఞాన ఏకాంతతకు ఎంతమాత్రము తావు ఇవ్వక విశ్వతుల్యంగా పరిగణించాలి. కాబట్టి మనం దాక్షిణాత్య సంగీత విద్వాంసుల సహకారాన్ని స్వీకరించి మన ఉభయుల సమానసొత్తు అయిన కర్ణాటక సంగీత సాంప్రదాయాలను అభివృద్ధిచేయటానికి పాటు పడదాం. ఎక్కడైతే ఉత్తమ సంగీతం విజృంభిస్తున్నదో అక్కడికల్లా మన బాలబాలికలను పంపి, ఉన్నత శిఖరాల నందుకున్న విద్వాంసులను విని, వారంతవాళ్ళమే అవకాశం కల్పింతాం. నాగరికతపట్ల మనవాళ్ళెపుడూ సంకుచిత మనస్కులు కారు. వ్యాకరణం చదువుకునే విద్యార్థి సంపూర్ణ విజ్ఞానాన్ని సంపాదించుకోదలచినట్లయితే కాశీదాకావెళ్లి అక్కడి మహాపండితుల దగ్గర శుశ్రూషచేసి, కొంతవరకైనా తాను తెలుసుకోవలసినదాన్ని గ్రహించానని సంతృప్తితో తిరిగివస్తాడు. అదేవిధంగా తర్కశాస్త్రంలో వేత్త కాదలచినవాడు నవద్వీపందాకా వెళ్లి అక్కడ తార్కికులవల్ల ఉపదేశంపొంది వస్తాడు.

జీవితకర్తవ్య నిర్వహణంలో, అందులో ముఖ్యంగా లలితకళల విషయంలో, సమగ్రత సిద్ధించాలంటే పట్టువిడువని అభ్యాసము, అఖండమైన సాధన ఎంతో ఆవశ్యకము. ఎప్పుడైతే ఒక్కక్కరిగాని, సంఘంగానీ, ఎరుగవలసినదంతా తెలుసుకున్నామని అనుకోటం ప్రారంభిస్తుందో, ఆనాడే క్షీణదశ ఆరంభమయిందని చెప్పవచ్చును. శక్తి సామర్థ్యాలలోగానీ, తెలివితేటలలోగాని ఆంధ్రులు ఎవరికీ తీసిపోరు. ఈవిషయంలో నా కెప్పుడూ ఎలాంటి సందేహమూ లేదు. కాని, మీలో కొందరికి నామీద కోపమువచ్చినా, నేనొక విషయం చెప్పక తప్పదు. ఏవిషయంలో నైనా సరే తలపెట్టిన కర్తవ్యం ఈషన్మాత్రం సఫలమైందని తోచగానే, మన వాళ్ళు, వృద్ధులుగాని, యువకులుగాని శ్రద్ధలోపించి మనలను మించినవాళ్ళు లేరనే అనేభావంతో సంబరపడిపోతారు. ఇది మనజాతిలక్షణమేమో ననిపిస్తుంది. కార్యసాధనకు స్వశక్తిలో గాఢమైన విశ్వాసము ఉండటం అవసరమే కాని ఈ శ్రద్ధలేని ఉపేక్షను అలాంటి విశ్వాసమనుకోటం కేవలం దురూహ. స్వయం ప్రశంస, ఆత్మవిశ్వాసాలు, ఇది అధోగతి లక్షణం.

ఈమహత్తర వార్షికోత్సవంతో, కర్ణాటక సంగీత సామ్రాజ్యంలో ఆంధ్రులు ముందంజవేసి సప్రణాళికంగా ఉన్నత శిఖరాల నలంకరించి ఒక నూతనశకం ప్రారంభిస్తారని నమ్ముతూ విరమిస్తున్నాను.

ఉబ్బసము
"చిత్రకోట్ అన్నమా రిబిడింగు జాతీయ ఉబ్బసమును ఒక్క మోతాదుతో కుదుర్చును. 6-2-47 పూర్ణిమ నాడు తీసుకోవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
Manager. MAHATMA NAGA BABA,
Ayurved Ashram. P. O. CHITRAKOT. U P

ప్రకటన

రాష్ట్రమునందలి భాషలలో మంత్రసానిపనియందు తరిఫీదు పొందుటకుగాను, ప్రవేశముకొరకు స్త్రీలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు అవివాహితులు గాని లేక పిల్లలులేని వితంతువులు గానియై యుండవలెను. వారు రాష్ట్రములోని ఏభాషనుండైనను 6 వ తరగతిలోగాని లేక మెట్రికేషనులోగాని ఉత్తీర్ణలై యుండవలెను. వారి వయస్సు 18 సంవత్సరములకు తక్కువగాని లేక 35 సంవత్సరములకు ఎక్కువగాని యుండరాదు. అభ్యర్థులు యీ దిగువ పేర్కొనబడిన ప్రదేశములలో దేనియందు తరిఫీదు పొందగోరుచున్నారో ఆ గవర్నమెంటు హాస్పిటలు సూపరింటెండెంటు గారికి తమ దరఖాస్తులను పంపవలెను. తరిఫీదు మొత్తము కాలపరిమితి 18 నెలలు. ఎన్నుకొనబడిన అభ్యర్థినిలకు యీ దిగువ తెలుపబడిన రేటుప్రకారము స్టయిపెండ్లు అలవెన్సులు నియమింపబడును.

స్టయిపెండు	నెల 1 కి రూ. 18
కిరాయిబత్తెము	నెల 1 కి రూ. 16
దొకిలి ఎలవన్సు	నెల 1 కి రూ. 1¾
పుస్తకాలు యూనిఫారము మొదలైన వాటికి	75 రూ. ల మొత్తం కావలసిన కంతకు

గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సు కడలూరు, వెల్లూరు, కర్నూలు, కాలికట్, తంజావూరు, తిరుచినాపల్లి, చిత్తూరు, ఉదకమండలము, ఏలూరు, కాకినాడ, గుంటూరు, అనంతపురము, కోయంబత్తూరు, మధుర, మంగుళూరు, సేలము, కింగుజార్జి హాస్పిటలు, విశాఖపట్టణము—రాజా సర్ రామస్వామి మొదలియార్ లైయింగు యిన్ హాస్పిటల్, మద్రాసు గవర్నమెంట్ హాస్పిటల్, కర్నూలు.

మదనకామేశ్వర లేహ్యం
ఇది మేహములు, నీర్కాళ్లు, ఎముకలు, ఖర్జపు అమూత్రము పోకలగుటలకు మంచిది. వీర్యపటుత్వమును కలిగించుటలో అద్వితీయమైనది. 2 రకముల పాటలు.
పి. శి. ఏ. అండ్ కంపెని
ఆయుర్వేదసమాజం, కెరిదేపి (నెల్లూరుజిల్లా.)

కావలెను
శ్రేష్ఠమైన ఫార్మస్యూటికల్ ప్రాడక్టులను విక్రయించుటకు డిస్ట్రిబ్యూట్ చేయుటకు ఆ జిల్లాలలో స్టాక్ యేజంట్లు కావలెను. ఈ వ్యాపారము చేయుచు, ద్రవ్యపు యోగ్యతలు వున్నవారే వ్రాయవలెను. IDEAL DRUGS Ltd,
Bombay 26

సంక్రాంతి పండుగకు ప్రత్యేక కానుకలు
మా ఉమా గోల్డు కవరింగు ఆభరణములు
10 సం॥ గ్యారంటీ



Rs. 3 4 0
Rs. 2-0-0
Rs. 2 12 0

గుండి		1 కి	0.10.0
3 గుండీల చైను		1 కి	2.0.0
,, లాకెట్టుతో			3.4.0
గోవర్ధన గొలుసు	24"	1 కి	15.0.0
నల్లపూసలగొలుసు	18"	1 కి	[illegible].8.0
మణి హారము	24"	1 కి	8.0.0
నవరత్నమాల		1 కి	12.8.0
రేడియోగాజులు 2" యించి		జ 1 కి	12.0.0

వలయువారికి 600 ఆభరణములుగల క్యాటలాగు ఉచితము. తపాలాఖర్చు 12 అణాలు ప్రత్యేకం.
ఉమాగోల్డుకవరింగువర్క్సు
408/13, ఉమా మహల్
ఖాజిల్లి పేట — మచిలీపట్టణం

పెప్‌చిల్ (ఉత్తమభోజనపదార్థము)
క్రొత్త స్టాకులు విరివిగా వచ్చినవి.
ప్రతి టౌనులోనూ ఏజెంట్లు కావలెను.
వివరములకు బాక్సు నెం 49,
C/o ఆంధ్రపత్రిక, మద్రాసు. 1.

STOPPED MENSES
Restored at any stage by use of KUMARI (Tabs.) & prevents future troubles ! Speedy & harmless !! Price Rs. 3/- Special Rs 5/- & Extra Special Rs. 8/- (V. P. As. 12). Mrs. P. Devee, H. D. S. (A. P.) Tollygunge, Calcutta.
Stockist :-HARRY & SON.,
93, China Bazaar Road, Madras.

బెజవాడ, రాజమండ్రి, ఏలూరులందు
బ్రహ్మాండమైన పొంగల్ విడుదల



కుంజలకేశి

[illegible] భాగవతార్, ఎస్. సి. వసంతకోకిలం,
కే. ఎల్. వి. వసంత, టి. ఆర్. రామచంద్రన్
మున్నగువారు నటించిన ఫిలిం.
డైరక్షన్: బోమన్-డి-ఇరానీ. స్టూడియో: సెంట్రల్.
ఆంధ్రకు: పూర్ణ పిక్చర్సు, బెజవాడ.
రాజం కే. శ్రీనివాసన్,
75, పాండిబజార్, త్యాగరాయనగర్.

శ్రీ కృష్ణా వీవింగ్ మిల్సు
సుబ్రమణ్యపురం, బెంగుళూరు సిటి.
&
సోల్ డీలర్సు: మెసర్సు యడలం బ్రదర్సు లిమిటెడ్,
బెంగుళూరు సిటి.
అభిమానులకు, ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
అభినందనముల నందజేయుచు
సంక్రాంతికి
శుభములు కోరుచున్నారు.

B
భారత్ బ్యాంక్ లిమిటెడ్.
హెడ్డాఫీసు: ఢిల్లీ.
చైర్మన్: సేత్ రాంకృష్ణ దాల్మియా.
ప్రజా విశ్వాసమునకు ప్రబల ప్రమాణము
1946 సెప్టెంబరు 30-వ తేదీతో పూర్తియైన
అర్ధసంవత్సరపు ఫలితములు
పూర్తియైన కాలమునకు లాభములు ... 10 లక్షలు
నిలవనిధి ... ... 30 లక్షలు
అన్నివిధాలైన బ్యాంకింగు వ్యాపారమున్నూ
విదేశి మారకపు వ్యాపారమున్నూ
నిర్వహింపబడును
ఎస్. పి. జెయిన్, మానేజింగు డైరెక్టరు.
ఆర్. కె. జెయిన్, డిప్యూటీ మానేజింగు డైరెక్టరు.

సంక్రాంతి అభినందనములు
మా ప్రాడక్టులయిన సైబాల్, అయోడిసాల్, బేబి గ్రైప్ వాడి తృప్తిజెంది ప్రయోజన మొందిన మా అభిమానులు, ఖాతాదారులు యావన్మందికి మా హృదయపూర్వకమైన సంక్రాంతి అభినందనముల నందజేయుచు, వారి ఆదరణాభిమానములను అభిలషించుచున్నాము.
సౌత్ యిండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
మధుర.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras